
1.05 లక్షల ఎకరాల ఫ్రీహోల్డ్



వైసీపీ ప్రభుత్వ హయాంలో అసైన్డ్ భూములకు శాశ్వత హక్కులు (ఫ్రీ హోల్డ్) కల్పించడంలో ఎంత మేరకు అక్రమాలు జరిగాయో కూటమి ప్రభుత్వం నిగ్గు తేల్చింది. ఇప్పటికే ఫ్రీహోల్డ్ పరిధిలోకి వచ్చిన భూముల రిజిస్ట్రేషన్లను నిలిపేయగా, ఈ నెలాఖరులో దాన్ని సడలించే అవకాశాలున్నట్లు రెవెన్యూ వర్గాల్లో చర్చ నడిచింది. కానీ, మరో రెండు నెలలపాటు 'ఫ్రీహోల్డ్' భూముల రిజిస్ట్రేషన్లను నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు ఫ్రీహోల్డ్ భూముల విషయంలో విచారించి నిర్ణయం తీసుకునేందుకు ఆ మధ్య జరిగిన క్యాబినెట్ మీటింగులో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. జిల్లాలో 1.05 లక్షల ఎకరాల్ని అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు రీవెరిఫికేషన్‌లో తేలింది. కూటమి ప్రభుత్వం వస్తూనే ఇలాంటి భూముల రిజిస్ట్రేషన్లను ఆపేయగా.. తాజాగా మరో రెండు నెలలు ఆపేస్తూ ఉత్తర్వులిచ్చింది.

\- చిత్తూరు, ఆంధ్రజ్యోతి

- వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలు రీవెరిఫికేషన్‌లో బహిర్గతం
- మరో రెండు నెలలు 'ఫ్రీహోల్డ్' రిజిస్ట్రేషన్లు వాయిదా

జిల్లాలో ఫ్రీహోల్డ్ భూముల వివరాలు (ఎకరాల్లో)

ఫ్రీహోల్డ్ చేసిన మొత్తం భూములు: 1,59,327.5
అక్రమంగా చేసినవి: 1,05,409.7
నిబంధనల మేరకు చేసినవి: 53,917.8
ఫ్రీహోల్డ్ తర్వాత చేసిన రిజిస్ట్రేషన్లు: 2561.3
అందులో సక్రమంగా చేసుకున్నవి: 1216.3
అక్రమంగా చేసుకున్న రిజిస్ట్రేషన్లు: 1344.9

గత ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకులు రెవెన్యూ అధికారుల మెడపై కత్తి పెట్టి మరీ భూముల్ని అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసుకున్నారు. 20 ఏళ్ల గడువు ముగియకున్నా, క్షేత్ర స్థాయిలో భూమికి లబ్ధిదారులు లేకున్నా, ఇతర ఉల్లంఘనలు జరిగినా.. వాటిని పరిగణనలోకి తీసుకోకుండా వేల ఎకరాల అసైన్డ్ భూములను గత ప్రభుత్వం నిషేధిత జాబితా నుంచి తప్పించేసింది. ఈ క్రమంలో భారీ స్థాయిలో అక్రమాలు జరిగాయని కూటమి ప్రభుత్వం ప్రాథమిక విచారణలో తేలడం.. దానికి తోడు మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దగ్ధం కావడం.. వంటి కారణాలతో గత ఆగస్టు నుంచి ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లను ప్రభుత్వం నిలిపేసింది. కొనసాగింపు ఉత్తర్వులను నవంబరు, డిసెంబరులోనూ ఇచ్చింది.తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో మరో రెండు నెలల పాటు రిజిస్ట్రేషన్లు నిలిపివేస్తున్నట్లు రెవెన్యూ శాఖ పేర్కొంది. ఫ్రీహోల్డ్ భూముల అక్రమాలపై పూర్తి సమాచారాన్ని పంపాలని కలెక్టర్లను, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులను ఆదేశించింది.

● ఎక్కడెక్కడ అక్రమాలు ఎక్కువంటే..

జిల్లాలో మొత్తం 1,59,327.5 ఎకరాలను ఫ్రీహోల్డ్ చేయగా, 1,05,409.7 ఎకరాల్ని నిబంధనలకు విరుద్ధంగా చేసినట్లు రీవెరిఫికేషన్‌లో గుర్తించారు. చిత్తూరు అర్బన్, గుడిపాల, తవణంపల్లె, ఐరాల, వి.కోట, బంగారుపాళ్యం, కుప్పం, గుడుపల్లె మండలాల్లో ఎక్కువ శాతం భూముల్ని అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించారు.

● రిజిస్ట్రేషన్లూ అక్రమంగానే..

ఫ్రీహోల్డ్ చేసుకున్న భూముల్ని వెంటనే అక్రమంగా రిజిస్ట్రేషన్లు కూడా చేసుకున్నారు. జిల్లాలో 2561.32 ఎకరాల ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లు జరగ్గా.. 1345.95 ఎకరాలవి అక్రమ రిజిస్ట్రేషన్లు అని అధికారులు తేల్చారు.

● ఏం చేయాలంటే.. ఉన్నతాధికారుల ఆదేశాలు

విచారణ నివేదికలను పరిశీలించిన రాష్ట్ర ఉన్నతాధికారులు.. ఫ్రీహోల్డ్ భూముల అక్రమాల స్థాయి గురించి తెలుసుకుని ఆశ్చర్యపోతున్నారు. తాజాగా సీసీఎల్ఏ కమిషనర్ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ భూముల విషయంలో తీసుకోవాల్సిన తదుపరి చర్యల గురించి వివరించారు. అవకతవకలు జరిగిన భూముల పూర్తి వివరాలను ఆన్‌లైన్ చేయాలని ఆదేశించారు. దీంతో ఆయా విభాగాల అధికారులు ఈ వివరాలన్నింటినీ ఆన్‌లైన్ చేసే పనిలో ఉన్నారు. ఆన్‌లైన్ పూర్తయ్యాక ఈ భూములపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

● అప్పటి జాబితా సిద్ధం చేసిందీ ఈ అధికారులే

ఫ్రీహోల్డ్ విషయంలో పెద్దఎత్తున అక్రమాలు జరిగాయని ఇప్పుడు అధికారులు తేల్చారు. కానీ, వైసీపీ హయాంలో ఈ ఫ్రీహోల్డ్ జాబితా తయారుచేసిందీ అప్పటి రెవెన్యూ అధికారులే. అప్పుడు జాబితా తయారులో పనిచేసిన వీఆర్వో నుంచి తహసీల్దార్ స్థాయి వరకు.. అందరూ జిల్లాలోనే పనిచేస్తున్నారు. నాడు వీఆర్వో నుంచి కలెక్టర్ స్థాయి వరకు అందరూ ఆయా స్థాయిల్లో సంతకాలు పెట్టినవారే. తాజాగా జాబితా అక్రమమంటే.. ఎవరి పాత్ర ఎంతన్నది కూడా తేల్చాల్సి ఉంది. అందులోనూ ఫ్రీహోల్డ్ జాబితాలను కలెక్టరేట్‌లోనే వెరిఫికేషన్ చేశారు. మండలాల నుంచి వచ్చిన జాబితాలను సరిచూసుకోవాల్సిన బాధ్యత కలెక్టరేట్‌లోని సంబంధిత సెక్షన్‌పై ఉంది. వారంతా అప్పట్లో ఎందుకు ఈ అక్రమాలను గుర్తించలేకపోయారనే అనుమానాలూ ఉన్నాయి. ఫ్రీహోల్డ్ భూముల విషయంలో ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో అని అటు రెవెన్యూ వర్గాల్లో.. ఇటు క్లియరెన్సు తీసుకున్నవారిలో చర్చ నడుస్తోంది.

పొద్దెక్కినా వీడని మంచు



రాజీవ్‌గాంధీ రోడ్డు

చిత్తూరు నగరంతో పాటు సమీప మండలాలను మూడు రోజులుగా కమ్మేసిన పొగమంచు గురువారం కూడా వీడలేదు.ఉదయం తొమ్మిది గంటలైనా పొగమంచు వీడకపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. ఉదయమే పనులకు వెళ్లేవారంతా చలికి వణికిపోయారు. ఉదయం వాకింగ్‌కు వెళ్లేవారంతా ఇంటి బయటికి వచ్చి పరిస్థితి గమనించి ఇంట్లోకి వెళ్లిపోయారు.



గాంధీ సర్కిల్



పీసీఆర్ జంక్షన్

ఎస్పీతోపాటు పలువురు అధికారులకు బెస్ట్ ఎలక్టోరల్ అవార్డులు

● ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించడమే కారణం



చిత్తూరు సెంట్రల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పలువురు జిల్లా అధికారులు ఉత్తమ రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపికయ్యారు. శనివారం విజయవాడలో నిర్వహించే 15వ జాతీయ ఓటరు దినోత్సవం కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అవార్డులు అందుకోనున్నారు. ఎంపికైన వారిలో.. ఎస్పీ మణికంఠతోపాటు నగరి నియోజకవర్గం సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.రవికుమార్, నగరి 134 బూత్ బూత్ లెవల్ అధికారి ఎం.ఎస్.త్యాగరాజన్, 138వ బూత్ బూత్ లెవల్ అధికారి సుభాషిణి, టెక్నికల్ సహాయకుడు ఎస్.ఉమాపతి ఉన్నారు. వీరిని పలువురు రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు అభినందించారు.

కొనసాగిన న్యాక్ పరిశీలన

గుడుపల్లె, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ద్రావిడ విశ్వవిద్యాలయంలో న్యాక్ పీర్ కమిటీ సభ్యులు రెండవరోజైన గురువారం కూడా విస్తృతంగా పర్యటించారు. మొదట విశ్వవిద్యాలయంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆ తరువాత మూలికా వనం, యానిమల్ హౌస్‌ను తనిఖీ చేశారు. అనంతరం ఫోక్లోర్ మ్యూజియానికి వెళ్లి అక్కడున్న పురాతన వస్తువులను పరిశీలించారు. అక్కడే ఉన్న అమ్మవారి ఆలయంలో విద్యార్థులు నిర్వహించిన సంక్రాంతి వేడుకలను న్యాక్ కమిటీ సభ్యులు తిలకించారు. మధ్యాహ్నం ఇందిరా గాంధీ ఓపెన్ స్టేడియం, బాల్ బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్ కోర్టులు, జిమ్‌ను పరిశీలించారు. బాలుర, బాలికల హాస్టళ్లను తనిఖీ చేసి అక్కడ విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకొన్నారు. సాయంత్రం ఎమినో హౌస్‌లోని కమిటీ హాలులో పూర్వపు విద్యార్థులతో సమావేశమయ్యారు. ఆ తరువాత పరిపాలన భవనంలోని కమిటీ హాల్‌లో విశ్వవిద్యాలయంలో ఉన్న వివిధ కమిటీల అధికారులతో సమావేశం నిర్వహించారు. వీసీ దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్ కుమార్, ద్రావిడ వర్సిటీ న్యాక్ కమిటీ కోఆర్డినేటర్ ఎంఎన్ వెంకటేశ, డీన్ శ్యామల, న్యాక్ కమిటీ సభ్యులు విమల్ కిషోర్, కనిక శర్మ, అరుణ్ ఎస్ కరత్, హెచ్.ఎన్.వగీలా, సత్య ప్రకాష్ నికోసి, రితూ లిహల్ పాల్గొన్నారు.



ద్రావిడ వర్సిటీ పరిపాలన భవనంలో వివిధ కమిటీల అధికారులతో కమిటీ సమావేశం

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

గృహ నిర్మాణాల్లో 2.0కు విశేష స్పందన

హౌసింగ్ ఇన్‌చార్జి పీడీ గోపాల్ నాయక్

చిత్తూరు సెంట్రల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): 'గృహ నిర్మాణ శాఖలో సొంతింటి సాకారం కోసం పీఎం ఆవాస్ యోజన (పీఎంఏవై) కింద కూటమి ప్రభుత్వం తాజాగా తీసుకు వచ్చిన 2.0 వర్షన్‌కు విశేష స్పందన లభిస్తోంది. నిరుపేదలైనవారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గృహాలు పొందేందుకు ప్రభుత్వం చర్యలు సులభతరం చేసింది' అని హౌసింగ్ ఇన్‌చార్జి ప్రాజెక్టు డైరెక్టర్ గోపాల్ నాయక్ తెలిపారు. ఆయనతో ఇంటర్వ్యూ విశేషాలివీ.

? సొంతింటి కల నిజం కావాలంటే ఏం చేయాలి

! పేదవాడి సొంతింటి కల నిజం చేయడానికి పీఎంఏవై - ఎన్టీఆర్ నగర్ కొత్త విధానాన్ని రూపొందించింది. దీన్నే 2.0గా పిలుస్తారు. దీని ద్వారా లబ్ధిదారుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయోజనం పొందవచ్చు.

? 2.0 అంటే ఏమిటి

! పీఎంఏవై-ఎన్టీఆర్ నగర్ కింద రాష్ట్ర ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖలో 2.0 వెర్షన్ ప్రవేశపెట్టింది. కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరగకుండా ఒక క్లిక్‌తో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే సౌలభ్యం ఉంది.

? ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి

! సాంకేతిక పరిజ్ఞానం కలిగిన లబ్ధిదారుడు ఆన్‌లైన్ ద్వారా నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చు. లేదంటే నెట్ సెంటర్, మీ-సేవతోపాటు సచివాలయంలోని రూరల్ హౌసింగ్ ఇంజనీర్ అసిస్టెంట్ల సహకారంతో దరఖాస్తు చేసుకోవచ్చు.



? ఎలాంటి స్పందన ఉంది.

! ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల నుంచి 13,696, పట్టణ ప్రాంతాల నుంచి 2049, మొత్తంగా 15,745 దరఖాస్తులు వచ్చాయి.

రోడ్డుప్రమాదంలో ఇద్దరి మృతి



ప్రమాదంతో దెబ్బతిన్న వాహనం



మృతులు గంగాధర్, వెంకట్రమణారెడ్డి(ఫైల్ ఫొటోలు)

పుంగనూరు రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పుంగనూరుకు నాలుగు కిలోమీటర్ల దూరంలోని ఏటవాకిలి క్రాస్ వద్ద గురువారం సిమెంట్ లారీని ద్విచక్రవాహనం ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు .. పుంగనూరు మండలం ఏటవాకిలి పంచాయతీ దిగువపల్లెకు చెందిన వ్యవసాయ కూలీ వెంకట్రమణారెడ్డి(54), ప్రసన్నయ్యగారిపల్లెకు చెందిన ఇళ్ల నిర్మాణ మేస్త్రీ గంగాధర్(45) ద్విచక్రవాహనంలో గ్రామ సమీపంలోని కోళ్లఫారం వద్దకు వెళ్లి తిరుగు ప్రయాణమయ్యారు. నాయుడుపేట నుంచి కర్నాటక రాష్ట్రం చిక్‌బళ్లాపూర్ వెళుతున్న సిమెంట్ లారీని అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం ఏటవాకిలి క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో గంగాధర్ అక్కడికక్కడే మృతి చెందగా వెంకట్రమణారెడ్డి తీవ్రంగా గాయపడటంతో గుర్తించిన స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా అతన్ని చికిత్స నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వెంకట్రమణారెడ్డి మృతి చెందాడు.పుంగనూరు సీఐ శ్రీనివాసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదస్థలం రామసముద్రం మండలం కావడంతో అక్కడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సెలవు రోజుల్లోనూ టెన్త్ విద్యార్థులకు భోజనం

చిత్తూరు సెంట్రల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): టెన్త్ విద్యార్థులను పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం చేసే క్రమంలో చేపట్టిన వంద రోజుల ప్రణాళిక భాగంగా సెలవుల్లోనూ మధ్యాహ్నం భోజనం అందించనున్నట్లు డీఈవో వరలక్ష్మి తెలిపారు. పబ్లిక్ పరీక్షల వరకు టెన్త్ విద్యార్థులకు ఎలాంటి సెలవులు లేకుండా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని గురువారం డీవైఈవో, ఎంఈవోలు, హెచ్‌ఎంలకు ఆదేశాలు జారీ చేశారు. అందులో భాగంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆదివారం నిర్వహించే ప్రత్యేక తరగతుల సమయంలో సోమవారం మెనూ వడ్డించాలని సూచించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు హెచ్‌ఎంలు కృషి చేయాలని, ఎంఈవోలు ప్రతి రోజూ రెండు పాఠశాలలు తనిఖీ చేసి రిపోర్టు అందజేయాలన్నారు.

మాజీ ఎంపీ ఆదికేశవులు ఇంట్లో భారీ చోరీ

చిత్తూరు అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): దివంగత మాజీ ఎంపీ, ఆదికేశవులుకు చెందిన బెంగళూరులోని ఇంట్లో భారీ చోరీ జరిగినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వారి కుటుంబీకులు ఎస్పీ మణికంఠను కలిసి ఫిర్యాదు చేయడంతో ఈ విషయంలో బయటకు వచ్చింది. మూడ్రోజుల కిందట పెద్ద మొత్తంలో చోరీ జరిగిందని, ఇది చేసింది తమ ఇంట్లో పనిచేస్తున్న గంగాధరనెల్లూరుకు చెందినవారిగా ఆదికేశవులు కుటుంబీకులు గుర్తించారు. దీనిపై రెండ్రోజుల కిందట ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సంబంధిత సీసీ పుటేజీని కూడా అందించారు. ఈ నేపథ్యంలో డీఎస్పీ స్థాయిలో ప్రత్యేకంగా పనిచేస్తున్న బృందాన్ని ఈ చోరీ విషయాన్ని తేల్చాలని ఎస్పీ ఆదేశించినట్లు సమాచారం. ఇప్పటికే దొంగలు పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలిసింది. ఒకట్రెండు రోజుల్లో నిందితులను మీడియాకు చూపించే అవకాశం ఉంది.

టెర్రకోట బొమ్మలకు భౌగోళిక గుర్తింపు!

- రెండ్రోజులు జిల్లాలో పర్యటించిన బీ2బీ బృందం
- అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్‌కు సన్నాహాలు





పలమనేరు, జీడీ నెల్లూరులో బొమ్మల తయారీ ప్రాంతాల్లో హైదరాబాదు రిసొల్యూట్ బీ2బీ కన్సల్టెన్సీ బృందం

చిత్తూరు సెంట్రల్, జనవరి 23(ఆంధ్రజ్యోతి): టెర్రకోట మట్టి కుండలు, బొమ్మలు, తెల్లజిల్లేడు వినాయక బొమ్మల తయారీ కేంద్రాలకు భౌగోళిక గుర్తింపుపై కలెక్టర్ సుమిత్ కుమార్ దృష్టి సారించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో తగు సూచనలు చేశారు. సంకల్ప పథకం అమలులో భాగంగా హైదరాబాదు రిసొల్యూట్ బీ2బీ కన్సల్టెన్సీ నేతృత్వంలోని బృందం మంగళ, బుధవారాల్లో పలమనేరు మండలం గంటావూరులోని టెర్రకోట మట్టికుండలు, బొమ్మల తయారీ ప్రాంతాలను సందర్శించింది.గంగాధరనెల్లూరు మండలంలోని కలవకుంటలో తెల్లజిల్లేడు వినాయక బొమ్మల తయారీ ప్రాంతాల్లో సమాచారం సేకరించింది. ఇవి ఎంతో ఆకర్షణీయంగా,సంప్రదాయబద్ధంగా ఉండటంతో వీటికి జాతీయంగానూ, అంతర్జాతీయంగానూ డిమాండ్ ఉండడమే భౌగోళిక గుర్తింపు సాధించడానికి ఉపకరించనుంది

ప్రత్యేక కళలకు ప్రోత్సాహం



జిల్లాలోని ప్రత్యేక కళలకు ప్రోత్సాహం ఇవ్వడానికే హైదరాబాదుకు చెందిన రిసొల్యూట్ బీ2బీ కన్సల్టెన్సీ ముందుకు వచ్చింది. టెర్రకోట కుండలు, బొమ్మలు, తెల్లజిల్లేడు వినాయక విగ్రహ ఉత్పత్తుల్లో నైపుణ్యాలు పెంచేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చి, ఉపాధి.. ఆదాయ మార్గాలు పెంచడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అన్నింటికీ మించి భౌగోళిక గుర్తింపు, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ సౌకర్యం లభిస్తుంది. - శ్రీదేవి, ఇన్‌చార్జి పీడీ, డీఆర్‌డీఏ

శ్రీవారి ఆలయంలో ముగిసిన అధ్యయనోత్సవాలు



తిరుమల, జనవరి23(ఆంధ్రజ్యోతి): శ్రీవారి ఆలయంలో గత నెల 30న మొదలైన అధ్యయనోత్సవాలు గురువారం ముగిశాయి. ఈసందర్భంగా రంగనాయక మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామిని వేంచేపు చేసి దివ్యప్రబంధ గోష్ఠి నిర్వహించారు. అధ్యయనోత్సవాల్లో భాగంగా తిరమలనంబి స్మృత్యర్థం గురువారం 'తన్నీరుముదు' ఉత్సవం నిర్వహించారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తర్వాత మలయప్పస్వామి వాహన మండపానికి వేంచేపు చేశారు. తిరుమలనంబి వంశీకులు బిందెలతో ఆకాశగంగ తీర్థాన్ని వాహన మండపానికి తీసుకువచ్చారు. అక్కడ వేదమంత్రోచ్చారణ నడుమ జీయర్ స్వాములు, ఆచార్య పురుషులు, ప్రబంధ పండితులు పవిత్ర తీర్థజలంతో ఆలయంలోకి వేంచేపు చేశారు. మూలవిరాట్టు పాదాలపై అమరిఉన్న బంగారు తొడుగుకు పవిత్ర ఆకాశగంగ జలంతో అభిషేకం చేశారు. ఈసందర్భంగా నంబి రచించిన 'తిరుమొళి పాశురాలను' పారాయణం చేశారు.

ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట మోసం

● రూ.20 లక్షలు పోగొట్టుకున్న యువకుడు

పెళ్లకూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట కొందరి తీరుతో ఓ యువకుడు మోసపోయారు. పోలీసులు తెలిపిన ప్రకారం.. పెళ్లకూరు మండలం అర్థమాలకు చెందిన తాండవ కృష్ణ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. వర్క్ ఫ్రమ్‌హోమ్ చేస్తున్న ఈయన కొందరి సూచన మేరకు ఆన్‌లైన్ ట్రేడింగ్‌లో పెట్టుబడి పెట్టారు. సుమారు రూ.20లక్షల నగదును పోగొట్టుకున్నారు. దీనిపై మరో రూ.11 లక్షలు కట్టి వీఐపీ ఖాతా ఆన్‌లైన్‌లో ప్రారంభిస్తే మొత్తం నగదు ఇస్తామని వారు చెప్పడంతో అనుమానం వచ్చి ఎస్‌ఐ నాగరాజును ఆశ్రయించారు. ఇది సైబర్ నేరంగా గుర్తించి.. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీహరి సర్వదర్శనానికి 13 గంటలు



తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 13 గంటల సమయం పడుతోంది. గురువారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 22 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 6 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచిఉన్నారు.

మంగళవారం నాటి హుండీ ఆదాయం: రూ.3.10 కోట్లు

బుధవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 62,223

తలనీలాలు సమర్పించినవారు: 19,704

కొత్త బంగారు లోకం





తిరుమల, ఆంధ్రజ్యోతి

ప్రకృతితో మమేకమవుతూ అడుగులు వేయడం ఓ మధురానుభూతి.. అటవీప్రాంతాన కొండలు, గుట్టలు ఎక్కుతూ ముందుకు సాగిపోవడం ఓ అందమైన అనుభవం. ప్రకృతి ప్రియుల్లో సాహస ప్రవృత్తిని పెంచే ట్రెక్కింగ్ ఇలాంటి విశేషాలెన్నింటినో పరిచయం చేస్తుంది. శేషాచల అడవుల అందాలను ఆస్వాదించే అవకాశం కలిగిస్తుంది. ట్రెక్కింగ్ అభిరుచి ఉంచేచాలు.. 'తిరుపతి అడ్వెంచరెస్ అడిక్ట్స్' గ్రూప్ మిమ్మల్ని కాంక్రీట్ జంగిల్ నుంచి పచ్చని సోయగాల మధ్య నడిపిస్తుంది. అందమైన సూర్యోదయాలు, కనువిందు చేసే వనాలు, పారే కాలువలను దాటుకుంటూ కాలాన్ని మర్చిపోయేలా చేస్తుందీ ప్రయాణం. ఓ ఆదివారం ఉల్లాసంగా గడపడానికి తిరుపతి అడ్వెంచరెస్ అడిక్ట్స్‌తో చేతులు కలిపేయండి మరి.

ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ ముందడుగు

ఓ యువకుడి చొరవతో సాహసయాత్ర

శేషాచలాన్ని చుట్టేస్తున్న ట్రెక్కర్లు

ఆరుగురితో సమూహానికి శ్రీకారం

తిరుపతికి చెందిన ఇనేష్ సిద్ధార్థ వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్. ఐదారేళ్లుగా శేషాచల అడవుల్లో సాహసోపేతమైన ట్రెక్కింగులకు వెళ్లి అద్భుతమైన ప్రకృతి అందాలు, పక్షులు, వన్యప్రాణులను కెమెరాలో బంధించడం అలవాటుగా మార్చుకున్నారు. ఈ యువకుడి అభిరుచికి స్నేహితులు భానుప్రకాష్, హేమకుమార్, దేవప్రసాద్, విష్ణు, వెంకటముని జత కలిశారు. వీరంతా ఇటీవల 'తిరుపతి అడ్వంచర్ అడిక్ట్స్' అనే ట్రెక్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. 38 రోజుల్లోనే తిరుపతి సమీపంలోని శేషాచల అడవుల్లోని ఆరు ప్రాంతాల్లో విజయవంతంగా టెక్కింగ్ నిర్వహించారు. తాటికోన, కాలభైరవగుట్ట, మల్లమడుగు, మెగాలిత్, మామండూరు, పేర్నిటి హిల్ వంటి ప్రాంతాలను చుట్టేశారు. దాదాపు 300 మందికి పైగా ట్రెక్కింగ్ లవర్స్ పాల్గొని ప్రకృతి అందాలను ఆస్వాదించారు. సుందరగిరులు, సహజ వనరులను అన్వేషించడంలో ఈ గ్రూప్ విశేషంగా కృషి చేస్తోంది. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంలో సఫలీకృతమవుతోంది.

ప్రతి ఆదివారం విహారం

ఈగ్రూప్ ప్రతి ఆదివారం ట్రెక్కింగ్ క్యాంప్ నిర్వహిస్తోంది. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఔత్సాహికులను సమీకరించి ఉత్సాహపరుస్తోంది. సూర్యోదయ వీక్షణం కోసం వీరంతా వేకువజామునే శ్రీకారం చుడుతున్నారు. సాయంత్రానికి తిరిగొచ్చేలా ప్లాన్ చేసుకుంటున్నారు. పిల్లల నుంచి 65 ఏళ్ల వృద్ధుల వరకూ ఈ సాహసయాత్రలో పాలుపంచుకుంటున్నారు. విద్యార్థులు, డాక్టర్లు, టెకీలు, వ్యాపారులు, లాయర్లు, ఇలా వివిధ రంగాల వారు పరస్పరం ఊసులాడుకుంటూ ఒక్కటై కలిసిపోతున్నారు.కొన్ని గంటల పాటు ప్రత్యేక లోకంలో విహరిస్తున్నామా అనే భావన కలుగుతోందని గ్రూప్ సభ్యులు చెబుతున్నారు.





తిరుపతి సమీప అందాలు చూపడమే లక్ష్యం

తిరుపతి, తిరుమల గొప్ప పుణ్యక్షేత్రాలని అందరికీ తెలుసు. కానీ అడ్వెంచరెస్ ప్రేమికులకు తెలియని అందమైన అడవులు, కొండలు, ప్రదేశాలు తిరుపతి చుట్టూ ఉన్నాయి. అడ్వెంచరెస్ టూరిజాన్ని పెంపొందించడం మా లక్ష్యం. మాతో వచ్చిన వారు గుర్తుండిపోయేలా అందమైన జ్ఞాపకాలను పొందుతున్నారు. ఆధునిక జీవనశైలిలో చాలా మంది శారీరక దృఢత్వాన్ని కోల్పోతున్నారు. ట్రెక్కింగుల ద్వారా శారీరక దృఢత్వాన్ని, మానసిక ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చు. దైనందిన ఒత్తిడి నుంచి ప్రకృతి ద్వారా ఉపశమనం పొందవచ్చు.

\- ఇనేష్ సిద్ధార్థ, సంస్థ వ్యవస్థాపకుడు

నూతన ఆవిష్కరణలకే గుర్తింపు

● తిరుపతిలో ఐఐటీలో పాన్ వరల్డ్ ఆఫ్ టెక్నాలజీ శాటిలైట్ ఈవెంట్ ● తిరుపతి ఐఐటీ- వీల్స్ మధ్య కుదిరిన ఒప్పందం



తిరుపతి ఐఐటీలో జరిగిన ఈవెంట్‌కు హాజరైన వివిధ పరిశ్రమల ప్రతినిధులు, విద్యాసంస్థల ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు

ఏర్పేడు, జనవరి 23(ఆంధ్రజ్యోతి): నూతన ఆవిష్కరణలతోనే గుర్తింపు లభిస్తుందని పలువురు వక్తలు అన్నారు. పాన్ - ఐఐటీ వరల్డ్ ఆఫ్ టెక్నాలజీ(పీఐడబ్ల్యూటీ)శాటిలైట్ ఈవెంట్ తిరుపతి ఐఐటీలో గురువారం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ శాస్త్రవేత్తలు, ఐఐటీ పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, అధ్యాపకులు, విద్యారంగం, పరిశ్రమలు, ప్రభుత్వం నుంచి మేధావులు, నిపుణులు ఈవెంట్‌లో పాలుపంచుకున్నారు. వీల్స్ గ్లోబల్, కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ(సీఐఐ) ఆంధ్రప్రదేశ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎన్ సత్యనారాయణ ప్రారంభోపన్యాసంతో మొదలైంది. సీఐఐ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు డాక్టర్ వి.మురళీకృష్ణ, రతన్ అగర్వాల్, వీల్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు అగర్వాల్ పలు ఒప్పందాలపై సంతకాలు చేశారు. సమావేశంలో మొదట వికసిత్ భారత్ కోసం పరిశ్రమల్లో విద్యా సహకారంలో తీసుకోవాల్సిన మార్పులు తదితర అంశాలపై చర్చించారు. మేరీల్యాండ్ బాల్టీమోర్ కౌంటీ విశ్వవిద్యాలయం నుంచి డాక్టర్ గోవిందరావు, సి.శ్రీనివాసరాజు, శ్రీసిటీ ఇంటిగ్రేటెడ్ బిజినెస్ అధ్యక్షుడు సతీస్ కామత్ నూతన ఆవిష్కరణలకు, అభివృద్ధికి అవసరమైన సూచనలను అందజేశారు. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో బ్రిడ్జింగ్ టెక్నాలజీ, గ్రామీణ అభివృద్ధిపై ప్యానల్ సమావేశం, సుదీర్ఘ చర్చ జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధికి అవసరమైన సాంకేతికతను ఉపయోగించడంపై చర్చించారు. స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ గురించి రమాకాంత్ దేశాయ్ చర్చించారు. పర్యావరణ సామాజిక పాలన ఆవిష్కరణ ప్రభావాన్ని నడిపించడానికి విద్య-పరిశ్రమ భాగస్వామ్యాలపై డాక్టర్ రాఘవన్ రామనన్ మాట్లాడారు. అనంతరం వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించే పరిశోధన పోస్టరు ప్రదర్శనతో సదస్సు ముగిసింది. పీఐడబ్ల్యూటీ ఉపగ్రహ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం ద్వారా తిరుపతి ఐఐటీ ప్రభావవంతమైన పరిశోధనలను నడిపించడం, ఆవిష్కరణలు పెంపొందించడం ముఖ్య ఉద్దేశంగా కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి విద్య- పరిశ్రమల మధ్య వారధులను నిర్మించడం పట్ల సదస్సులో మేధావుల చర్యలతో ఐఐటీ ప్రాంగణం కొత్తకళను సంతరించుకుంది.

వచ్చారు.. వెళ్లారు!

● మల్లిమడుగులో అక్రమ మట్టి తవ్వకాలపై మైనింగ్ శాఖ అధికారుల తూ..తూ..మంత్ర పరిశీలన



మల్లిమడుగు వంకలోకి వచ్చే వాగు వద్ద కందకాలు పూడ్చి వేసి పైపులు పెట్టి రోడ్డును పరిశీలిస్తున్న ఆర్ఐ కృష్ణ

రేణిగుంట, జనవరి 23(ఆంధ్రజ్యోతి): మల్లిమడుగు రిజర్వాయరులో అక్రమ మట్టి తవ్వకాలపై ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'మల్లిమడుగులో మళ్లీ మట్టి తవ్వకాలు' శీర్షికన వార్తా కథనం ప్రచురితం కావడంతో మైనింగ్ అధికారులు తూ.. తూ.. మంత్రంగా స్పందించారు. గురువారం మధ్యాహ్నం మట్టి తవ్విన ప్రాంతాలను అలా వచ్చి ఇలా పరిశీలించి వెళ్లిపోయారు. ఈ విషయమై నివేదికలు సిద్ధం చేసి జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తామని తమ ఫొటోలు, పేర్లు రాయవద్దన్నారు. ఏదైనా సమాచారం కావాలంటే జిల్లా అధికారిని సంప్రదించాలని పరిశీలనకు వచ్చిన మైనింగ్ అధికారి తెలిపారు. ఈ విషయమై జిల్లా మైనింగ్ శాఖ అధికారులను వివరణ కోరేందుకు ఫోన్లో సంప్రదించగా సదరు అధికారి స్పందించ లేదు.

టెండర్లు తీసుకున్న వాళ్లు చెక్‌పోస్టులు పెట్టుకోవచ్చు

జిల్లాలో ప్రభుత్వం వద్ద మైనింగ్‌కు సంబంధించి టెండర్లు తీసుకున్న వాళ్లు ప్రత్యేకమైన చెక్‌పోస్టులు పెట్టుకోవచ్చని రేణిగుంట మండల పరిధిలో ఈ ప్రాంతంలో కాకుండా గాజులమండ్యం ప్రాంతంలో సైతం మైన్స్ తరలించే వాహనాలకు బిల్లులు తనిఖీ చేయవచ్చని మైనింగ్ శాఖ అధికారులు స్పష్టం చేశారు.

పట్టు తప్పిన పోలీసు శాఖ

గాడిలో పెట్టండి ఎస్పీగారూ!

జిల్లా పోలీసు శాఖ పట్టుతప్పింది. కొన్ని స్టేషన్లలో ఎవరికి వారే యమునా తీరులాగా తయారయ్యారు. ప్రధానంగా జిల్లాలోని కొన్ని స్టేషన్లు సెటిల్‌మెంట్లుకు అడ్డాగా మారాయనే విమర్శలున్నాయి. ప్రధానంగా శ్రీకాళహస్తి, రామచంద్రాపురం, సత్యవేడు, నాయుడుపేట, పాకాల, అలిపిరి, ఏర్పేడు, తిరుమల టూ టౌన్ తదితర స్టేషన్లపై ఈ విమర్శలు ఎక్కువగా వస్తున్నాయి. రేణిగుంట తీరు మీద కూడా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భూ వ్యవహారాల్లో పోలీసులు తలదూరుస్తున్నారనే విమర్శలున్నాయి.

\- తిరుపతి(నేరవిభాగం), ఆంధ్రజ్యోతి

ఏళ్ళ తరబడి తిష్ట.. దిగజారుతున్న ప్రతిష్ఠ



జిల్లాలోని తిరుపతి, తిరుమల పోలీసు స్టేషన్లలో పనిచేస్తున్న సిబ్బంది కొందరు ఏళ్ల తరబడి ఒకే చోట తిష్టవేసి కూర్చున్నారు. తిరుమల టూ టౌన్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఒక ఏఎస్ఐ కానిస్టేబుల్ నుంచి హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ వరకు కొండ దిగడం లేదు. ఇక తిరుమల 1 టౌన్, టూటౌన్, క్రైం, ట్రాఫిక్ స్టేషన్లలో పనిచేస్తున్న సీఐలు రెండు, మూడేళ్ళకు బదిలీ అవుతున్నా కింది స్థాయి సిబ్బందికి మాత్రం స్థాన చలనం జరగడం లేదు. వన్‌టౌన్ స్టేషన్‌లో ప్రొటోకాల్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఉన్నత స్థాయి అధికారుల అండదండలతో కొండ దిగని ఘనుడుగా పేరు తెచ్చుకున్నాడు. ఇక తిరుపతి అలిపిరి స్టేషన్‌లో పనిచేస్తున్న ఒక హెడ్ కానిస్టేబుల్ దాదాపు 15 సంవత్సరాలుగా అక్కడే తిష్ట వేసి కూర్చొని సెటిల్‌మెంట్లు, భూ దందాలు చేస్తున్నట్టు ఆరోపణలున్నాయి. అలాగే వెస్ట్‌లో పని చేస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లు, ఒక ఏఎస్ఐ, రైటర్ హవా కొనసాగిస్తున్నారు. బహిరంగ మద్యపానం విషయంలోనూ, బార్లు వద్ద కొట్లాటలు, ఘర్షణలు జరిగినా తిరుపతిలోని పోలీసులకు కాసులు వర్షం కురిపిస్తోంది. తిరుపతి రూరల్, ఈస్ట్, చంద్రగిరి, రేణిగుంట, ఏర్పేడు, పాకాల, శ్రీకాళహస్తి, సత్యవేడు, నారాయణవనం వంటి స్టేషన్లలో దీర్ఘకాలంగా ఉన్న రైటర్ల తీరు వల్ల పోలీసు వ్యవస్థకు చెడ్డపేరు వస్తోంది. కొన్ని స్టేషన్లలో పనిచేస్తున్న ఎస్ఐలు నేరుగా సీఐలను శాసించే స్థాయికి ఎదిగారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని పోలీసుల తీరును గ్రహించిన ఎస్పీ సుబ్బరాయుడు దాదాపు 10 మందిపై సస్పెన్షన్లు, చార్జి మెమోలు జారీ చేశారు. కొందరిని వీఆర్‌కు బదిలీ చేశారు. తప్పు చేస్తే దండన తప్పదనే భయం కొంతవరకు పోలీసు శాఖలో పుట్టింది. ఇంతలోనే ఆయన్ను ప్రభుత్వం బదిలీ చేసింది.

తిరుపతి ట్రాఫిక్ గాడిలో పడేనా?

తిరుపతి ట్రాఫిక్ వ్యవస్థ పూర్తిగా గాడి తప్పింది. ట్రాఫిక్‌లో పనిచేస్తున్న కొందరు అధికారులు రోడ్లపైకి రాకుండా విధులు నిర్వహిస్తున్నారనే విమర్శలు వున్నాయి. గతంలో ఎస్పీగా పనిచేసిన సుబ్బరాయుడు సెల్ కాన్ఫరెన్సులో ట్రాఫిక్‌లో పనిచేస్తున్న ఒక సీఐ పనితీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కొన్ని ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ సిబ్బంది అసలు కనపడని పరిస్థితి. లీలా మహల్ సర్కిల్, పూర్ణకుంభం సర్కిల్, అన్నమయ్య సర్కిల్, బాలాజీ కాలనీ, ఎంఆర్‌పల్లి, కృష్ణాపురం ఠానా, తిరుమల బైపాస్ రోడ్డు, గాంధీ రోడ్డు వంటి ప్రధాన రహదారుల్లో వెళ్లాలంటేనే బీపీ వస్తోంది. అడ్డదిడ్డం పార్కింగ్‌లు, హారన్ల మోత, నెంబరు ప్లేట్లు లేని ఆటోలు, లైసెన్సులు లేని వాహనదారులతో తిరుపతి ట్రాఫిక్ గందరగోళంగా తయారైంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని తిరుపతి ట్రాఫిక్‌ను దారిలో పెట్టాల్సిన ప్రధాన బాధ్యత నూతన ఎస్పీగా బాధ్యతలు తీసుకుంటున్న హర్షవర్ధన రాజుపై వుంది. ఇక గంజాయి అక్రమ రవాణాకు అడ్డాలుగా మారిన తిరుపతి, రేణిగుంట రైల్వే స్టేషన్లలో గట్టి భద్రత ఏర్పాటు చేయాల్సి వుంది.

నేడు జిల్లా ఎస్పీగా హర్షవర్ధన రాజు బాధ్యతలు స్వీకరణ

తిరుపతి జిల్లా ఎస్పీగా మళ్లీ హర్షవర్ధన రాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. గతంలో ఎన్నికల కౌంటింగ్ సమయంలో ఇక్కడ రెండు నెలల పాటు సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఆయనకు వుంది.ఆయన గురువారం తిరుపతికి చేరుకున్నారు.శుక్రవారం తిరుమలలో శ్రీవారినిదర్శించుకుని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఉపాధి కల్పన ప్రణాళికలు రూపొందించండి

తిరుపతి(కలెక్టరేట్), జనవరి 23 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో యువతకు ఉపాధి కల్పించే దిశగా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఆయన అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు వారు కోరుకుంటున్న రంగంలో నైపుణ్యాలను పెంపొందించి, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్వీ యూనివర్శిటీలో ప్రతినెలా డ్రోన్, నారావారిపల్లెలో లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణా తరగతులు నిర్వహించాలన్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ జాబ్‌మేళా నిర్వహించాలని సూచించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ శోభన్ బాబు, పరిశ్రమల శాఖ జీఎం శ్రీరామమూర్తి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం, పలు యూనివర్సిటీల అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్



రూ.4.5 కోట్ల ఎర్రచందనం స్వాధీనం

● ముగ్గురు అంతర్రాష్ట్ర స్మగ్లర్ల అరెస్ట్



స్మగ్లర్లతో పాటు ఎర్రచందనం చూపుతున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

మంగళం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా గుడిపాల మండలం వద్ద టాస్క్‌ఫోర్స్ పోలీసులు ముగ్గురు అంతర్రాష్ట్ర స్మగ్లర్లను అరెస్ట్ చేసి, వారి నుంచి రూ.4.5 కోట్ల విలువైన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. కపిలతీర్థం వద్ద గల టాస్క్‌ఫోర్స్ కార్యాలయంలో గురువారం ఎస్పీ శ్రీనివాస్‌తో కలిసి ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. రహస్య సమాచారం మేరకు గుడిపాల మండల పరిధిలోని చిత్తూరు, వేలూరు మార్గంలో పానాటూరు సమీపంలోని అండర్ బ్రిడ్జి వద్ద టాస్క్‌ఫోర్స్ సిబ్బంది బుధవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టారని తెలిపారు. ఈ విషయాన్ని గమనించిన స్మగ్లర్లు కంటైనర్ వాహనాన్ని దూరంగా ఆపి పారిపోయే ప్రయత్నం చేశారన్నారు. టాస్క్‌ఫోర్స్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. కంటైనర్ తనిఖీ చేయగా ఏడు టన్నుల బరువు గల 413 ఎర్రచందనం దుంగలు బయటపడినట్లు వెల్లడించారు. పట్టుబడ్డ ఎర్రచందనం విలువ రూ.4.5 కోట్లు ఉంటుందన్నారు. తమిళనాడు రాష్ట్రం సేలం జిల్లాలోని గోడౌన్ నుంచి దుంగలను అసోంకు తరలిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. పట్టుబడిన వారు తమిళనాడుకు చెందిన నరేంద్రకుమార్, అసోంకు చెందిన బినోయికుమార్, రాజస్థాన్‌కు చెందిన విజయ్‌జోషిలుగా గుర్తించామన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన సిబ్బందికి రివార్డులు ప్రకటించారు.

కేవీకేలలో ఉద్యోగావకాశాలు

తిరుపతి(క్రీడలు), జనవరి 23 (ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి, సత్యవేడులోని ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రాలలో ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి సయ్యద్‌సాహెబ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తిలో బ్యాడ్మింటన్ శిక్షకుడి, నైట్ వాచ్‌మన్, సత్యవేడులో నైట్‌వాచ్‌మన్ పోస్టు మాత్రమే ఖాళీ ఉన్నట్లు పేర్కొన్నారు. 10వ తరగతి చదివి, ఆసక్తిగలవారు మరిన్ని వివరాలకు 98663 17312 నెంబరులో సంప్రదించాలని కోరారు.

ఎలుకల నివారణ మందు పంపిణీ

తిరుపతి(ఎంఆర్‌పల్లె), జనవరి 23(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 19 మండలాల్లో 80 వేల హెక్టార్లలో రబీ సీజనులో ఎలుకల నుంచి పంటలను కాపాడుకునే చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి ప్రసాదరావు, అసిస్టెంట్ డైరెక్టర్ ధనంజయ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం బ్రోమోడయోలిన్ మందును రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. గురు, శుక్రవారాల్లో పంచాయతీల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

లోకేష్ జన్మదిన వేడుకలు

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు జిల్లావ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి.టీడీపీ నాయకులతో పాటు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పాల్గొని కేకులు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.పలుచోట్ల అన్నదానాలు చేశారు.






కుప్పంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ఎం తదితరులు - చిత్తూరులో అన్నదానం చేస్తున్న టీడీపీ నేతలు - ఐరాల మండలం అగరంపల్లెలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్ తదితరులు - పులిచెర్లలో జరిగిన వేడుకల్లో టీడీపీ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి తదితరులు

ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకూడదు

జేసీ విద్యాధరి



అధికారులతో సమీక్షిస్తున్న జేసీ విద్యాధరి

కుప్పం/గుడుపల్లె, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి అన్నారు. కుప్పం, గుడుపల్లె మండలాల్లో గురువారం ఆమె పర్యటించి సమీక్ష సమావేశాలు నిర్వహించారు. రెండు మండలాల్లో జరుగుతున్న రీ సర్వే వివరాలు, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన వినతుల పరిష్కారాలను అడిగి తెలుసుకున్నారు. కుప్పం మండలం కంగుంది పంచాయతీ వెంకటేశపురంలో మొదట మొదలైన రీ సర్వే గురించి రెవెన్యూ అధికారులను ఆరా తీశారు. మ్యుటేషన్ సంబంధిత అంశాలపై సమీక్షించారు. తొలుత ప్రభుత్వ భూములను రీ సర్వే చేసి సెంటు భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని అధికారులను ఆదేశించారు. కుప్పం మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వివిధ భూ సంబంధిత సమస్యలపై వచ్చిన 466 అర్జీల పరిష్కారం ఏ దశలో ఉందో ఆరా తీశారు. నిర్దేశిత గడువులోపు ఆయా సమస్యలను పరిష్కరించాలని ఆరా తీశారు. అనంతరం గుడుపల్లె మండలం బిసానత్త గ్రామ పరిధిలోని బంగారు గనులను జేసీ పరిశీలించారు. కార్యక్రమాల్లో ఆర్డీవో శ్రీనివాసరాజు, కుప్పం, గుడుపల్లె తహసీల్దార్లు చిట్టిబాబు, సీతారామ్, డీటీలు, ఆర్ఐలు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో మామిడిలో దిగుబడులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి

పలమనేరు, జవవరి 23 (ఆంధ్రజ్యోతి): మామిడిలో సస్యరక్షణ చర్యలు తీసుకుంటేనే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం పలమనేరు వెలుగు కార్యాలయంలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో మామిడి పూత, పిందె దశల్లో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడిలో పూతకాలం మొదలవుతోందని.. పూత ఒకేసారి రావడానికి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు, ఆర్క మ్యాంగో స్పెషల్ 5 గ్రాములు లీటరు నీటితో కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే పూత, మొగ్గ దశల్లో ఆశించే ప్రధాన చీడపీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారిణి లక్ష్మీప్రసన్న, టీడీపీ నాయకులు నాగరాజరెడ్డి, జగదీష్‌నాయుడు, దొరస్వామి నాయుడు, మల్లీశ్వరరెడ్డి, ఉమాపతి నాయుడు, రైతులు పాల్గొన్నారు.

వరకట్న వేధింపులకు వివాహిత బలి



స్వప్న మృతదేహం

కుప్పం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): కుప్పం మండలం పలార్లపల్లెలో వరకట్న వేధింపులకు స్వప్న (24) అనే వివాహిత బలైంది. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. పలార్లపల్లెకు చెందిన స్వప్న అదే గ్రామానికి చెందిన కోదండపాణిని నాలుగేళ్ల క్రితం ప్రేమించి వివాహం చేసుకుంది. అయితే కోదండపాణితోపాటు అతని తండ్రి శంకరప్ప తరచూ స్వప్నను వరకట్న వేధింపులకు గురి చేసేవారు. ఈ వేధింపులు తాళలేని ఆమె గురువారం ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. డీఎస్పీ పార్థసారథి ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. స్వప్న తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఆమె భర్త కోదండపాణి, అతడి తండ్రి శంకరయ్యలపై కేసు నమోదు చేశారు.

కోటపల్లిలో ఒంటరి ఏనుగు దాడి



ఏనుగు దాడిలో ధ్వంసమైన పంటలను పరిశీలిస్తున్న ఎఫ్ఎస్‌వో షఫి

కల్లూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం పాళెం పంచాయతీ కోటపల్లి వద్ద రెండో గురువారం వేకువజామున పంటలపై ఒంటరి ఏనుగు దాడి చేసింది. చింతలవంక నుంచి బయలుదేరిన ఒంటరి ఏనుగు కోటపల్లిలోని రైతు దామోదర్‌నాయుడు పొలం వద్దకు చేరుకొని పశుగ్రాసాన్ని తొక్కేసింది. అనంతరం చుట్టుపక్కల ఏడు మామిడిచెట్లను విరిచేసింది. విషయం తెలుసుకున్న ఎఫ్ఎస్‌వో మహమ్మద్ షఫి అక్కడకు చేరుకొని ఒంటరి ఏనుగు దాడిలో ధ్వంసమైన పంటలను పరిశీలించారు. రైతులకు నష్ట పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మూడేళ్ల చిన్నారిపై అఘాయిత్యం




వైద్యాధికారులు , పోలీసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భానుప్రకాష్ - నిందితుడు మోహన్

నగరి,జనవరి 23 (ఆంధ్రజ్యోతి):నగరి మండలంలో మూడేళ్ల చిన్నారిపై మోహన్(26) అనే యువకుడు అఘాయిత్యానికి పాల్పడిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.నాలుగురోజుల క్రితం బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాక దాన్ని సెల్‌ఫోన్‌లో చిత్రీకరించిన విషయంపై బాలిక తల్లిదండ్రులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో నిందితుడైన మోహన్‌ను(26) అదుపులోకి తీసుకుని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సీఐ మహేశ్వర్ తెలిపారు.అనంతరం బాలికను వైద్యశాలకు పరీక్షల నిమిత్తం పంపినట్లు తెలిపారు.ఈ సమాచారం తెలిసి గురువారం రాత్రి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ బాధితురాలి తల్లిదండ్రులను పరామర్శించారు.చిన్నారిపై అఘాయిత్యం చేసిన యువకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

పీఎం సూర్య ఘర్ సర్వేను నెలాఖరులోపు పూర్తి చేయాలి

● సదరన్ డిస్కం సీఎండీ సంతోషరావు

చిత్తూరు రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పీఎం సూర్యఘర్ పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు సోలార్ ప్యానళ్లను ఉచితంగా అందించేందుకు నిర్వహిస్తున్న సర్వే, రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని అధికారులను సదరన్ డిస్కం సీఎండీ సంతోషరావు ఆదేశించారు. ఈ అంశంపై గురువారం తిరుపతి నుంచి విద్యుత్‌శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 20వ తేదీలోపు పూర్తి చేయాల్సిన కార్యక్రమాన్ని ఇంకా ఎందుకు పెండింగ్‌లో ఉంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే వ్యవసాయ సర్వీసులకు ఉచితంగా విద్యుత్ అందించడంలో భాగంగా పీఎం కుసుం పథకం కింద సోలార్ ప్యానళ్ల ఏర్పాటు చేయడానికి ఐదు ఎకరాలను గుర్తించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఈఈలు మునిచంద్ర, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్టోర్స్‌కు 300 ట్రాన్స్‌ఫార్మర్లు

25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు 300 జిల్లా స్టోర్స్‌కు వచ్చాయని ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు. ఈ ట్రాన్స్‌ఫార్మర్లను వ్యవసాయ సర్వీసులకు ఉపయోగిస్తారని పేర్కొన్నారు. అలాగే 1500 సైడ్ ఆరమ్స్ వచ్చాయన్నారు.

ఇసుక అక్రమ రవాణాకు రాచబాట



అక్రమార్కులు స్వర్ణముఖి నుంచి ట్రాక్టర్ల ఇసుకను తరలిస్తున్న దృశ్యం



మోదుగులపాళెం వద్ద స్వర్ణముఖి నదిలో అక్రమార్కులు వేసిన రోడ్డు

ఏర్పేడు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఏర్పేడు మండలం మోదుగుల పాళెం వద్ద స్వర్ణముఖి నది ప్రాంతంలో ఇసుక తరలించడానికి అక్రమార్కులు రాచబాట వేసుకుంటున్నారు. మూడు నెలల కిందట ఇలా రోడ్డు వేసి రాత్రింబవళ్లు ట్రాక్టర్లతో ఇసుకను తరలించి సొమ్ము చేసుకున్నారు. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో రెవెన్యూ అధికారులు స్పందించి కందకాలు కొట్టి స్వర్ణముఖి నదిలోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకున్నారు. కొద్ది రోజులు ఆగిన అక్రమార్కులు.. రెండు రోజుల నుంచి దర్జాగా స్వర్ణముఖి నదిలో ఎక్సకవేటర్ల సాయంతో ఇసుకను తరలించడానికి ఏకంగా రాచబాట వేసుకున్నారు. మళ్లీ ఇసుక తరలిస్తున్నారు. దీనిపై స్థానికులు శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, ఏర్పేడు తహసీల్దారు భార్గవికి ఫోనులో ఫిర్యాదు చేశారు. 'సమస్య మా దృష్టికి వచ్చింది. ఇసుక అక్రమ రవాణా కోసం స్వర్ణముఖి నదిలోకి ప్రవేశించడానికి వీల్లేకుండా కందకాలు తవ్విస్తాం' అని తహసీల్దారు భార్గవి తెలిపారు.

మున్సిపల్ అధికారులపై విచారణ పూర్తి

ప్రభుత్వం చేతిలో తిరుపతి కార్పొరేషన్ అధికారుల చిట్టా ● నివేదిక సమర్పించిన ఆర్డీ

(తిరుపతి, ఆంధ్రజ్యోతి)



తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న పూర్వ అధికారుల అక్రమాల చిట్టా రాష్ట్ర ప్రభుత్వం చేతికి వెళ్లింది. కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగంతో పాటు కార్పొరేషన్ ఆదాయానికి భారీగా గండికొట్టారని విచారణ కమిటీ గుర్తించినట్టు తెలిసింది. మంత్రి నారా లోకేశ్‌కు వచ్చిన ఫిర్యాదులపై మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాలతో డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్స్ (డీఎంఏ) విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. అనంతపురం రీజనల్ డైరెక్టర్ విశ్వనాథ్ నేతృత్వంలో 9 మంది సభ్యులతో ఏర్పాటైన విచారణ కమిటీ దాదాపు మూడు నెలల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం రూపొందించిన నివేదికను ఆర్డీ విశ్వనాథ్ రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి విభాగం ఉన్నతాధికారులకు ఇటీవల సమర్పించారు. కార్పొరేషన్‌లో రెవెన్యూ ఆఫీసర్ (ఆర్వో)గా పనిచేసిన కేఎల్ వర్మ, మేనేజర్‌గాను, అకౌంటెంట్‌గా పనిచేసిన చిట్టిబాబుతో పాటు డీఈగా పనిచేసిన విజయకుమార్‌రెడ్డి పనితీరుపై లోతైన విచారణ జరిగింది. రెవెన్యూ, పరిపాలన వ్యవహారాల అంశాలలో పెద్దఎత్తున అవినీతి జరిగినట్టు గుర్తించినట్టుగా తెలుస్తోంది. కార్పొరేషన్లో అవకతవకలు జరిగినట్టు ఇదివరకే ప్రీ ఆడిట్ కమిటీ తేల్చిన అంశాల ఆధారాలపైనే విచారణ కమిటీ ప్రధానంగా దృష్టిపెట్టినట్టు సమాచారం. టెండరుకు వెళ్లి చేయాల్సిన పనులు నామినేటెడ్ కింద ఇవ్వడం, అనర్హులకు టెండర్లను కట్టబెట్టడం, బడ్జెట్ ఒకింత ఇస్తే రెండింతలు ఇష్టమొచ్చినట్టు ఖర్చుపెట్టడం. లేని అధికారాలు చెలాయించి దుర్వినియోగం చేయడం వంటివి విచారణ కమిటీ నివేదికలో ఉన్నట్టు సమాచారం. అదేవిధంగా రెవెన్యూ విభాగానికి సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలించిన నిర్మాణాల కొలతలకు, రికార్డులో నమోదు చేసిన కొలతల్లో చాలా వ్యత్యాసం ఉన్నట్టు గుర్తించినట్టు తెలుస్తోంది. అడ్డగోలుగా కొలతలు తగ్గించడం, పార్కింగ్ వేయాల్సిన చోట వేయకుండా పన్నులు తగ్గించడం వంటివి బయటపడినట్టు సమాచారం. అదేవిధంగా ఇంజనీరింగ్ విభాగంలోనూ విజయకుమార్ రెడ్డిపై విచారణకు నియమితులైన పబ్లిక్ హెల్త్ ఈఈ సుబ్బరాయుడు విచారణ నివేదిక ఇంకా ప్రభుత్వానికి చేరకపోయినప్పటికీ ఆర్డీ నేతృత్వంలోని కమిటీ డీఈ అక్రమాలను కూడా గుర్తించి నివేదికలో పొందుపరిచినట్టు సమాచారం.

ఇష్టారాజ్యంగా బిల్లుల చెల్లింపు

జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో స్నాక్స్ కోసం రూ.33 లక్షల బిల్లులు చెల్లింపు జరిగినట్టు గుర్తించారు. రెండు బిల్లులుగా ఆ మొత్తాన్ని ఓ ఈవెంట్ కాంట్రాక్టర్‌కు ముట్టజెప్పినట్టు తెలిసింది. 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో నిబంధనలకు విరుద్ధంగా నిధులు ఖర్చుపెట్టిన అంశాలను కూడా నివేదికలో పొందుపరిచనట్టు తెలుస్తోంది. ఆ సమయంలో మున్సిపల్ కమిషనర్‌గా పనిచేసిన ఐఏఎస్ అధికారిణి హరిత పేరును కూడా నివేదికలో చేర్చినట్టు సమాచారం. నివేదికను పరిశీలించిన తర్వాత వీరిపై శాఖాపరమైన చర్యలకు ప్రభుత్వం సిద్ధపడుతున్నట్టు తెలుస్తోంది.

రవినాయుడి ఫిర్యాదుతో కదిలిన డొంక

గత వైసీపీ నేతలతో అంటకాగిన తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులపై తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాప్ ఛైర్మన్ రవినాయుడు ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేయడంతో విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. రెవెన్యూ మేనేజర్‌గా ఉన్న వీఎస్ చిట్టిబాబు, ఆర్వో కేఎల్ వర్మపై విజిలెన్స్ విచారణ చేపట్టి, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. కుప్పం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న సమయంలో చిట్టిబాబు వైసీపీకి కొమ్ముకాస్తూ కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను ఇబ్బందిపెట్టడంతో పాటు, ప్రలోభాలకు గురిచేశారని, గత సార్వత్రిక ఎన్నికల్లోనూ భూమన అభినయ్‌కు ఓట్లు వేయాలని సిబ్బందిపై ఒత్తిడి తెచ్చారని లేఖలో పేర్కొన్నారు. అదేవిధంగా కార్పొరేషన్ నిధులు పక్కదారి పట్టించడంలోనూ సిద్ధహస్తుడని వెల్లడించారు. ఇక ఆర్వో కేఎల్ వర్మ పన్నులు విధించడంలో ఇష్టానుసారంగా వ్యవహరించారని, వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి తొత్తుగా వ్యవహరించి పుంగనూరు మున్సిపల్ కమిషనర్‌గా గత ప్రభుత్వంలో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి అనుకూలంగా పనిచేశారని పేర్కొన్నారు. కుప్పం స్థానిక ఎన్నికల్లో ఎన్నికల అధికారిగా వెళ్లి అక్కడా పెద్దిరెడ్డి చెప్పినట్టు చేశారని ఆరోపించారు. కార్పొరేషన్ ఆర్వోగా అనేక అక్రమాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. కాంట్రాక్టు పనుల్లో జరిగిన అవినీతి అక్రమాలలోనూ, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ అభినయ్‌కు కాంట్రాక్టర్ల నుంచి నిధులు దోచిపెట్టడంలో డీఈ విజయకుమార్‌రెడ్డి కీలకంగా వ్యవహరించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఫైళ్లా.. ఇస్తాంలే!

● విజిలెన్స్‌కు తుడా అధికారుల సహాయ నిరాకరణ

● అక్రమాలపై ముందుకు సాగని విచారణ

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా)లో ఇంకా వైసీపీ వాసనలు పోలేదు. అక్రమాలపై దర్యాప్తు కోసం విజిలెన్సు అధికారులు ఫైళ్లు అడుగుతుంటే సహాయ నిరాకరణ చేస్తున్నట్లు తెలిసింది. దీంతో విజిలెన్సు విచారణ ముందుకు సాగడంలేదు.

- తిరుపతి(నేరవిభాగం), ఆంధ్రజ్యోతి

వైసీపీ ప్రభుత్వ హయాంలో తుడా పరిధిలో అడ్డగోలు టెండర్లతో అయినవారికి పనులు కట్టబెట్టారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రధానంగా 2020-21లో 54 పనులకు సంబంధించి రూ.20 కోట్లు విలువ చేసే టెండర్లను పిలిచారు. 2021-22లో రూ.139 కోట్లు విలువ చేసే దాదాపు 400 పనులకు సంబంధించి టెండర్లు పిలిచారు. 2022లో రూ.475 కోట్లు విలువ చేసే 157 పనులకు సంబంధించి టెండర్లు పిలిచారు. తమకు సంబంధించిన వారికి పనులు కట్టబెట్టి అడ్డగోలుగా నిధులు దోచుకున్నారనే అభియోగాలు బలంగా ఉన్నాయి. కొన్ని పనులకు టెండర్ల దాఖలుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఏకంగా నామినేషన్ ప్రాతిపదికన పనులు కట్టబెట్టారన్న విమర్శలున్నాయి. అధికారాన్ని అడ్డం పెట్టుకుని విచ్చలవిడిగా దుర్వినియోగం చేశారనే ఆరోపణలున్నాయి. తుడా నిధులు పుష్కలంగా ఉన్నప్పటికీ లోటు బడ్జెట్ చూపడం పట్ల పలు అనుమానాలకు దారితీస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చాక దీనిపై నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధి నేరుగా సీఎం చంద్రబాబుకు ఫిర్యాదు చేయడంతో ఆయన విజిలెన్సు విచారణకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో విజిలెన్సు అధికారులు రంగంలోకి దిగారు. సంబంధిత ఫైళ్లు అప్పగించి విచారణకు సహకరించాలని తుడా అధికారులను కోరారు. అదిగో, ఇదిగో అంటూ కాలం గడుపుతున్నారే కానీ, దర్యాప్తునకు అవసరమైన ఫైళ్లు ఇవ్వలేదని, ఈ దిశగా తుడా అధికారులు సహకరించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆదేశాలు వచ్చి రెండు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు ఆ ఫైళ్లను అప్పగించడంలో అధికారులు మీనమేషాలు లెక్కపెట్టడం వెనుక ఎవరి ఒత్తిళ్లు ఉన్నాయన్న చర్చ సాగుతోంది. ఈ విషయమై విజిలెన్సు అధికారులు పదేపదే రిమైండర్లు పంపుతున్నా పట్టించుకోవడంలేదని విశ్వసనీయంగా తెలిసింది. రెండు మూడు రోజుల్లో ఫైళ్లు అప్పగించకుంటే విజిలెన్సు డీజీకి ఫిర్యాదు చేయడానికి సిద్ధపడుతున్నట్లు సమాచారం.

పైనేని మునెమ్మ స్మారక పురస్కారాలకు కథల ఆహ్వానం

పలమనేరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి) : తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పైనేని మునెమ్మ స్మారక పురస్కారాల కోసం తెలుగు రచయితలనుంచి కథలను ఆహ్వానిస్తున్నట్లు సమితి అధ్యక్ష, కార్యదర్శులు తులసినాథం నాయుడు, పుష్ప ఓ ప్రకటనలో తెలిపారు. కుటుంబ సమస్యలు, సామాజిక సమస్యలను ఇతివృత్తంగా చేసుకొని రాసిన కథలను ఫిబ్రవరి 20వతేది లోపు పి.తులసినాథంనాయుడు, కళామందిరం, సాయిగార్డెన్ సిటీ, గంగవరం, చిత్తూరు జిల్లా చిరునామాకు పంపాలన్నారు. మొదటి బహుమతి రూ 5వేలు, రెండవ బహుమతి రూ. 3వేలు, మూడవ బహుమతి రూ. 2వేలు, ఐదుగురికి రూ. వెయ్యి చొప్పున కన్సోలేషన్ బహుమతులు అందించడంతో పాటు జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో సత్కరిస్తామని తెలిపారు.

వరసిద్ధుడికి కానుకగా ఐదు వెండి బిందెలు



వెండి బిందెలను అందిస్తున్న సాయిరాజ్

ఐరాల(కాణిపాకం), జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి పాలాభిషేకం నిర్వహణకు హైదరాబాద్‌కు చెందిన సాయిరాజ్ గురువారం ఐదు వెండి బిందెలను కానుకగా అందించారు. ఈవో పెంచలకిషోర్ మాట్లాడుతూ.. ఒక్కో వెండి బిందె కిలో బరువుందని, రూ.లక్ష విలువ చేయనున్నట్లు తెలిపారు. దాతకు స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. సూపరింటెండెంట్ కోదండపాణి, ఆలయ ఇన్‌స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు. కాగా, ఏలూరు రేంజి ఐజీ అశోక్‌కుమార్ గురువారం వరసిద్ధుడిని దర్శించుకున్నారు.

'పరీక్షా పే చర్చ'కు ఎం.పైపల్లె విద్యార్థి ఎంపిక



రోహిత్‌ను అభినందిస్తున్న ఎస్ఎస్ ఏపీసీ వెంకటరమణ తదితరులు

ఐరాల/చిత్తూరు సెంట్రల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పరీక్షా పే చర్చ కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రితో ముఖాముఖిలో పాల్గొడానికి ఐరాల మండలంలోని ఎం.పైపల్లె జడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి సి.రోహిత్ ఎంపికయ్యాడు. ఈ మేరకు హెచ్ఎం అరుణ్‌కుమార్ గురువారం తెలిపారు. శుక్రవారం నుంచి ఈనెల 29వ తేదీవరకు డిల్లీలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రోహిత్‌ను ఎస్ఎస్ ఏపీసీ వెంకటరమణ, ప్లానింగ్ కోఆర్డినేటర్ జయప్రకాష్, తదితరులు అభినందించారు.

ఆకట్టుకున్న గుజరాతీ ఎద్దు



నగరి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ శాంతి యాత్రలో భాగంగా తిరుపతి నుంచి కన్నియా కుమారికి వెళుతున్న ఇస్కాన్ ప్రచార రథం గురువారం నగరి పట్టణంలోని ఓంశక్తి ఆలయం వద్దకు చేరుకుంది. ఈ రథాన్ని లాగుతున్న గుజరాతీ ఎద్దుల్లో ఒకదానికి గాయమైతే చికిత్స కోసం ఇక్కడ ఆగారు. స్థానిక పశువైద్యాధికారులు ఆ ఎద్దుకు చికిత్స చేశారు. ఈ సందర్భంగా పెద్ద కొమ్ములు కలిగిన ఈ ఎద్దును చూసి స్థానికులు ఫొటోలు, సెల్ఫీలు తీసుకున్నారు. ఓంశక్తి ఆలయ నిర్వాహకులు రథంతోపాటు వచ్చిన వారికి భోజన, వసతి సదుపాయం కల్పించారు.



చెర్లోపల్లె అయాన్‌డిజిటల్ కేంద్రలోకి వెళ్లుతున్న విద్యార్థులు

జేఈఈ మెయిన్స్‌కి 2285 మంది హాజరు

తిరుపతిరూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్‌ఐటీలలో ప్రవేశాల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్‌కు రెండవరోజు గురువారం 2285మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాశారని సిటీకోఆర్డినేటర్ టిక్కైలాష్‌నాథ్ పేర్కొన్నారు. 2322మంది విద్యార్థులకు గాను 2285మంది హాజరవ్వగా..37మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు.

కోలాహలంగా పశువుల పండుగ


జనసమూహం మధ్య పరుగులు తీస్తున్న ఎద్దులు

రామకుప్పం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సంబరాల్లో భాగంగా గురువారం రామకుప్పంలో ఎద్దుల పండుగ కోలాహలంగా జరిగింది. ఎద్దుల పండగను చూసేందుకు తరలివచ్చిన జనంతో స్థానిక దిగువవీధి జనసంద్రంగా మారింది. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌తో పాటు పలువురు నాయకులు హాజరయ్యారు. ఎద్దులకు పూజలు చేసి పరుగులు తీయించారు.

● సోమల: సోమల మండలం తెట్టుపల్లెలో గురువారం పశువుల పండుగ ఘనంగా నిర్వహించారు. కాటమరాజు ఆలయం వద్ద ప్రత్యేక అలంకరణలు చేపట్టారు. పశువుల పాకల వద్ద పూజలు నిర్వహించారు. పశువులను సుందరంగా అలంకరించి వీధుల్లో పరుగు పందేలు చేపట్టారు. పశువులను పట్టుకునేందుకు యువత పోటీ పడ్డారు.

నిత్యావసరాలపై తహసీల్దారుకు ఫిర్యాదు

సోమల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తమకు నిత్యావసర సరుకులు సక్రమంగా అందజేయడం లేదని గురువారం తహసీల్దారు బెన్నురాజ్‌కు డీలర్లు ఫిర్యాదు చేశారు. రేషన్ షాపులకు ప్రభుత్వం బియ్యం, కంది పప్పు కోటా తక్కువగా అందజేయడంతో కార్డుదారులకు సరిపోవడం లేదని వాపోయారు. పెద్దఉప్పరపల్లెలోని రెండు షాపుల్లోనూ 70 మంది కార్డుదారులకు తక్కువ వస్తుందని తెలిపారు. దీంతో బియ్యం అందని కార్డుదారులు డీలర్లపై తిరగబడుతున్నారని వాపోయారు. కార్డుదారులకు సరిపడే నిత్యావసర సరుకులు రేషన్ దుకాణాలకు అందజేయాలని కోరారు.

నేతాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి

సోమల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని సోమల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాధరం నాయుడు పేర్కొన్నారు. గురువారం స్థానిక కళాశాలలో నేతాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గౌతం, వెంకట సుబ్బయ్య, శివయ్య, రవీంద్ర, రామకృష్ణ, వెంకటరమణ నాయక్, సుధ, నాగరత్న, లక్ష్మీ, గీతాంజలి, శ్రీకాంత్, పుష్ప కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● పలమనేరు: పలమనేరు బీజేపీ కార్యాలయంలో గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బీజేపీ పలమనేరు అధ్యక్షులు తాతాయ్యనాయుడు, శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ ధర్మకర్త రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

జనసేన నాయకుల సంబరాలు

సోమల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీకి ఎన్నికల సంఘం గాజు గ్లాసు గుర్తు కేటాయించడంతో గుర్తింపు పొందిందని మండల పార్టీ అధ్యక్షుడు సూరిశెట్టి నాగభూషణం రాయల్ అన్నారు. నంజంపేటలో జనసేన కార్యకర్తలు స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఫిబ్రవరి 2న సూరయ్యగారిపల్లెలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ ఉంటుందని.. జిల్లా, రాష్ట్ర నాయకులు హాజరు కానున్నట్లు తెలిపారు. సోమలలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

హాకీ పోటీలకు కావేటిగారిపల్లి బాలికలు


అభినందనలు అందుకున్న విద్యార్థులు హిమశ్రీ, జయశ్రీ

కల్లూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం కావేటిగారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్ర స్థాయి హాకీ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం మంజువాణి తెలిపారు. కావేటిగారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు జయశ్రీ, హిమశ్రీలను ఉపాధ్యాయులు అభినందించారు. ఈనెల 27న అనంతపురం జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి హాకీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారదర్శకంగా సామాజిక తనిఖీలు


రికార్డులు పరిశీలిస్తున్న తనిఖీ అధికారి సురేంద్రరెడ్డి

కల్లూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సామాజిక తనిఖీలు పారదర్శకంగా జరుగుతున్నాయని ఎంఈవో పోకల తాతయ్య తెలిపారు. పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం తనిఖీ ప్రారంభమైంది. మధ్యాహ్న భోజనం, అభివృద్ధి పనుల రికార్డులను పరిశీలించారు. మరుగుదొడ్లు, క్రీడా మైదానాలను పరిశీలించి విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి విద్యాబోధనపై ఆరా తీశారు. కార్యక్రమంలో సామాజిక తనిఖీ అధికారులు బుజ్జి, సురేంద్రరెడ్డి, హెచ్ఎం శ్రీవాణి, ఉపాధ్యాయులు రాజేంద్ర, వెంకట్రమణ పాల్గొన్నారు.

రూ.లక్షతో టీడీపీ శాశ్వత సభ్యత్వం



కుప్పంలో శాశ్వత సభ్యత్వం తీసుకుంటున్న సుబ్రహ్మణ్యం తదితరులు

కుప్పం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండల తెలుగు యువత అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం ఆచారి రూ.లక్ష చెల్లించి పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. కుప్పంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా ఈ సభ్యత్వం స్వీకరించారు. తెలుగు యువత నియోజకవర్గ నాయకుడు చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

పుంగనూరు రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం పుంగనూరులో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆ సంఘ నాయకులు నాగరాజ, మునస్వామి మొదలియార్ తెలిపారు. ప్రతినెలా చివరి శనివారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవన్‌లో చెన్నై శంకర్ నేత్రాలయ హాస్పిటల్ వైద్యులు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గోకులం షెడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి


గోకులం షెడ్లను పరిశీలిస్తున్న డ్వామా పీడీ రవికుమార్

పుంగనూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గోకులం షెడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని చిత్తూరు డ్వామా పీడీ రవికుమార్ రైతులు, సిబ్బందిని ఆదేశించారు. గురువారం పుంగనూరు మండలం మోదుగులపల్లె, ఈడిగపల్లె పంచాయతీలో నిర్మిస్తున్న గోకులంషెడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో 50 గోకులం షెడ్లు మంజూరు కాగా 23 షెడ్లు మాత్రమే పూర్తి చేశారని.. మిగిలిన 27 షెడ్ల నిర్మాణాలు వివిధ స్థాయిలో ఉండటంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధి సిబ్బంది, రైతులతో మాట్లాడి త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో మాధవీలత, ఏపీవో శివ, రఘు తదితరులు పాల్గొన్నారు.

విషపురుగు కాటుతో వృద్ధుడి మృతి

రామకుప్పం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలం కెంచనబల్ల పంచాయతీ భూమండలపురంలో ఓ వృద్ధుడు విషపురుగు కాటుతో మృతి చెందాడు. బుధవారం రాత్రి గ్రామానికి చెందిన శీనప్ప ఇంటి ఆవరణలోని బాత్రూంకు వెళ్లి మళ్లీ నిద్రపోయాడు. ఉదయాన్నే చనిపోయి ఉండటతో పురుగుకాటుకు గురై మృతి చెందాడని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రామకుప్పం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేటూరులో పశుపోషణపై అవగాహన

సోమల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పశుపోషణలో పాడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డాక్టర్ చందనప్రియ గురువారం పేటూరులో అవగాహన కల్పించారు. పశువైద్య శిబిరంలో పశువులకు చికిత్సలు అందించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉమాపతి నాయుడు, ఎంపీటీసీ సర్వేశ్వరి, మాజీ సర్పంచి బాలాజీ నాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎదురెదురుగా ఢీకొన్న లారీలు.. డ్రైవర్‌కు గాయాలు

కల్లూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం కల్లూరు సమీపంలోని ఎస్సార్ పెట్రోల్ బంకు వద్ద జాతీయ రహదారిపై గురువారం ఉదయం రెండు లారీలు ఢీకొన్న ప్రమాదంలో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. తమిళనాడు రాష్ట్రం కడలూరు జిల్లా కుంతపాకానికి చెందిన లారీ డ్రైవర్ వేలు (54) తమిళనాడు నుంచి హైదరాబాదుకు కెమికల్ లోడ్డుతో వెళుతున్నాడు. బెంగుళూరు నుంచి కల్లూరుకు చక్కెర లోడ్డుతో మరో లారీ వస్తోంది. ఎస్సార్ పెట్రోల్ బంకు సమీపంలో రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో డ్రైవర్ వేలు కుడికాలు లారీ క్యాబిన్‌లో ఇరుక్కుని గాయపడ్డాడు. పోలీసుల సాయంతో డ్రైవర్‌ను వెలికితీసి 108 వాహనంలో పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నలుగురు జూదరుల అరెస్టు

కల్లూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలం అయ్యావాండ్లపల్లి పంచాయతీ జ్యోతినగర్ సమీపంలో గురువారం సాయంత్రం పేకాట ఆడుతున్న మండలానికి చెందిన నలుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. వారి నుంచి రూ.1400 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

చెంచమరెడ్డిగారిపల్లెలో సమస్యలు పరిష్కరించాలి


చెంచమరెడ్డిగారిపల్లెలో సమస్యలపై నిలదీస్తున్న గ్రామస్తులు

రొంపిచెర్ల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెంచమరెడ్డిగారిపల్లె పంచాయతీలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రజలు పంచాయతీ కార్యదర్శి తారకనాథ్‌ను సచివాలయంలో నిలదీశారు. బుధవారం గ్రామంలో గ్రామసభ జరగాల్సి ఉన్నా.. సర్పంచి సుధారాణి హాజరు కాలేదని.. గ్రామసభకు రాకుండా నచ్చినవారికి ఇళ్ల వద్ద సంతకాలు చేసి బిల్లులు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో దేవలపల్లె చెంగల్‌రెడ్డి, రఘు, మనోజ్‌కుమార్, చంద్రశేఖర్‌ఆచారి, యువరాజ, ఈశ్వరయ్య, రాఘవ, మధవ, రెడ్డిశేఖర్, బాలాజీ, గూడూరి హరిబాబు, సప్పిడి సురేంద్ర, టి.వెంకట్రమణారెడ్డి పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి ఆరీఫా షేక్

పుంగనూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మార్చి 8న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పుంగనూరు సీనియర్ సివిల్ జడ్జి ఆరీఫా షేక్ కోరారు. గురువారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీసులతో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజీకి అనువైన సివిల్, క్రిమినల్ కేసులను రాజీ చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి కృష్ణవంశీ, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు చెన్నకేశవులు, ఏపీపీ వీరాంజనేయులు, ఎం.ఎస్ హరినాథరెడ్డి, ఏజీఎం భాస్కర్‌రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

పేరుకుపోయిన చెత్త తొలగింపు


చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎన్.వి. రమణారెడ్డి

పలమనేరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పలమనేరుకు ఆనుకొని ఉన్న పెద్దచెరువు వద్ద మురుగునీటి కాలువలు, పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని గురువారం మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.రమణారెడ్డి, మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్ తొలగించారు. స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా లోకేశ్ జన్మదిన వేడుకలు


రామకుప్పంలో రక్తదానం చేసిన నాయకులు


పలమనేరులో..


పుంగనూరులో..

కుప్పం, పలమనేరు, పుంగనూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు కుప్పంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కుప్పంలోని పార్టీ కార్యాలయంలో 207 మంది పార్టీ కార్యకర్తలు, నాయకులు రక్తదానం చేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్. మునిరత్నం తదితర నాయకులు హాజరయ్యారు. అలాగే కుప్పం, పుంగనూరు, పలమనేరు నియోజకవర్గాల్లోని అన్ని మండలాల్లో మంత్రి లోకేశ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పులిచెర్ల, రొంపిచెర్ల మండలాల్లో జరిగిన వేడుకల్లో పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి హాజరయ్యారు. రామకుప్పంలో రక్తదానం చేపట్టగా.. పలు చోట్ల అన్నదానాలు చేపట్టారు

సెల్‌ఫోన్ డ్రైవింగ్‌తో అధిక ప్రమాదాలు


విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎంపీఐ సుప్రియ

పుంగనూరు రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడిపితేనే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని పుంగనూరు ఎంవీఐ సుప్రియ సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా స్థానిక ఎంసీవీ కాలేజీ విద్యార్థులతో కలిసి కొత్తయిండ్లు జడ్పీ హైస్కూల్ నుంచి ర్యాలీ చేపట్టారు. వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఎంవీఐ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో సుధాకర్‌రావు

బైరెడ్డిపల్లె, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పారిశుధ్యంపై గ్రామ కార్యదర్శులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్‌రావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామకార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎస్‌డబ్ల్యుపీసీ షెడ్ల నిర్వహణపై తగిన శ్రద్ధ వహించి తడి, పొడిచెత్త సేకరణ సక్రమంగా చేపట్టాలన్నారు. గ్రామాల్లో ఇంటి పన్ను సక్రమంగా వసూలు చేయాలన్నారు. అంతకుముందు కమ్మనపల్లె, బైరెడ్డిపల్లె ఎస్‌డబ్ల్యుపీసీ షెడ్లను తనిఖీ చేసి తగిన సూచనలిచ్చారు. అనంతరం బైరెడ్డిపల్లె సచివాలయంలో రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో డీపీఆర్‌సీ జిల్లా కో-ఆర్డినేటర్ షణ్ముగం, ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, ఈవోపీఆర్‌ఆర్డీ ప్రసాద్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. వెంకటేసులు

పలమనేరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం. వెంకటేసులు అన్నారు. గురువారం పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రారంభమైన రెండురోజుల సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ఎస్.ఆర్. కేశవులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో వివిధ కళాశాలల నుంచి వచ్చిన ఆచార్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రికి పరికరాల వితరణ



ఐరాల(కాణిపాకం), జనవరి 23 (ఆంధ్రజ్యోతి): కాణిపాకం సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి గురువారం హైదరాబాద్‌కు చెందిన అవేర్ గ్రూప్ చైర్మన్ మాధవన్, ప్రాజెక్టు డైరెక్టర్ వరుణ్‌లు చిత్తూరు రీజనల్ ఎస్బీఐ కార్యాలయం ద్వారా పలు పరికరాలను వితరణ చేశారు. వీటిల్లో రెండు హైడ్రాలిక్ కాట్, బెడ్లు, వాటర్ ప్యూరిఫైర్, ఐదు చైర్లు, నాలుగు స్టాండింగ్ బీపీ అపార్టస్, రెండు మెటల్ ఎయిర్ కూలర్లు, రెండు సోలార్ లైట్లు, 20 ప్లాస్టిక్ కుర్చీలు ఉన్నాయి. వీటి విలువ రూ.రెండు లక్షలు ఉంటుందని రీజనల్ మేనేజర్ సురేష్‌బాబు, చిత్తూరు చీఫ్ మేనేజర్ సురేంద్రకుమార్ తెలిపారు. డాక్టర్లు స్వాతిసింధూర, రాజేశ్వరి, ఆస్పత్రి అధికారులు శివయ్య, వేదవతి పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాస్‌ల వితరణ



వెదురుకుప్పం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): చవటగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంకు అవసరమైన ప్లేట్లు, గ్లాస్‌లను చెన్నైకి చెందిన ప్రసన్నకుమార్ గురువారం వితరణ చేశారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వి.వసంతకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

చీటీ డబ్బుల విషయమై గొడవ : ఒకరికి గాయాలు

గంగాధరనెల్లూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): చీటీ డబ్బుల విషయమై జరిగిన గొడవలో ఒకరికి గాయాలయ్యాయి. ఇన్‌చార్జి సీఐ శ్రీనివాసంతి గురువారం వివరాలను మీడియాకు తెలిపారు. వేపంజేరి పంచాయతీ గోవిందరెడ్డిపల్లె ఆదిఆంధ్రవాడలో సంతోష్‌కుమార్ కొంత కాలంగా చీటీలు నిర్వహిస్తున్నాడు. ఇతడి వద్ద అదే ప్రాంతానికి చెందిన మురళి కూడా చీటీ వేశాడు. అయితే సక్రమంగా చీటీ డబ్బులు కట్టకుండా వాయిదాలు పెడుతూ వచ్చేవాడు. బుధవారం మురళి ఇంటికెళ్లిన సంతోష్‌కుమార్ చీటీ డబ్బులు అడిగాడు. మాటామాటా పెరిగి గొడవకు దారితీసింది. ఈ నేపథ్యంలో మురళి కత్తి తీసుకొచ్చి సంతోష్‌కుమార్‌పై దాడిచేసి, గాయపరిచాడు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నూతన మంచినీటి ట్యాంకు ఏర్పాటుకు చర్యలు

యాదమరి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పెరియంబాడిలో మంచినీటి ట్యాంకును ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ ఉష, సచివాలయ సిబ్బంది గురువారం పరిశీలించారు. 'శిథిలావస్థలో పెరియంబాడి మంచినీటి ట్యాంక్' శీర్షికన ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు పరిశీలించి.. నూతన ట్యాంకు నిర్మించాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు.

టీడీపీ కార్యకర్తకు ఎలక్ట్రిక్ బైక్ బహుమతి



గుడిపాల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): బొమ్మసముద్రం పంచాయతీ కోటూరుకు చెందిన టీడీపీ కార్యకర్త వాసురెడ్డికి ఎమ్మెల్యే జగన్మోహన్ ఓ ఎలక్ట్రిక్ బైక్‌ను బహుమతిగా అందజేశారు. గురువారం వాసురెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ కోసం చేసిన తన సేవలను గుర్తించి స్థానిక నాయకుల సహకారంతో బైకును ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. టీడీపీలో కష్టపడేవారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని చెప్పారు.

బెల్లం ఊట ధ్వంసం


బెల్లం ఊటను ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీసులు

పుంగనూరు రూరల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): నాటు సారా తయారీ చేయడానికి నిల్వ ఉంచిన బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు పుంగనూరు ఎక్సైజ్ సీఐ సురేశ్‌రెడ్డి తెలిపారు. గురువారం పుంగనూరు మండలం జువ్వలదిన్నెతాండా పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ పొలాల్లో నిల్వ ఉంచిన 800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. దాడుల్లో ఎస్ఐ వేణుగోపాల్ రెడ్డి, సిబ్బంది సుబ్రహ్మణ్యంగౌడు, నాగరాజ, సురేంద్ర బాబు, వినోద్, శ్వేత, మమత, రాజేశ్వరి పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాల తనిఖీ


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా రిసోర్స్‌పర్సన్ విజయలక్ష్మి

బైరెడ్డిపల్లె, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కమ్మనపల్లె కస్తూరిబా పాఠశాలను గురువారం జిల్లా సామాజిక తనిఖీ బృందం అధికారులు తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులు, మధ్యాహ్న భోజన నాణ్యత, నిర్వహణ తీరును పరిశీలించి సూచనలిచ్చారు. రిసోర్స్‌పర్సన్లు మల్లికార్జున, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

జరిమానాలు తప్పక చెల్లించాలి

బైరెడ్డిపల్లె, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పోలీసుల తనిఖీలో పట్టుబడిన వాహనాలకు వేసిన జరిమానాలను సంబంధిత వాహనదారులు తప్పక చెల్లించాలని బైరెడ్డిపల్లె ఎస్ఐ పరశురాముడు ఒక ప్రకటనలో తెలిపారు. వాహనాలపై వేసిన జరిమానాలను మీసేవ కేంద్రాలు, సచివాలయాల్లో చెల్లించవచ్చన్నారు. వివరాలకు పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని తెలిపారు.

సెల్‌ఫోన్‌కు బానిసలు కావద్దు

పాలసముద్రం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సెల్‌ఫోన్‌కు బానిసలు కావద్దని చిత్తూరు విజయం ఇంజనీరింగ్ విద్యార్థులు కోరారు. గురువారం మండలంలోని తిరుమలరాజుపురం జడ్పీ హైస్కూల్‌లో ఒక్క రోజు ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించారు. పాఠశాలకు 25వేల విలువైన ఇన్వర్టర్‌ను విరాళంగా ఇచ్చారు. ఇన్‌చార్జి హెచ్ఎం సుధాకర్, టీచర్లు మురుగదాస్, వాసు, ఉషారాణి,వెంకటేష్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

బాలికల రక్షణ అందరి బాధ్యత

చిత్తూరు అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): బాలికల రక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో బేటీ బచావో.. బేటీ పడావో సిగ్నేచర్ క్యాంపెయిన్, బాలికల సంరక్షణ వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. డీఆర్వో మోహన్ కుమార్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం వితరణ

వెదురుకుప్పం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): వెదురుకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం కాపుమొండివెంగనపల్లెకి చెందిన సాయిరెడ్డి, భూపతిరెడ్డి వితరణతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన వసతి కల్పించినట్లు ఎంఈవో దామోదరం తెలిపారు. అంతకు ముందు విద్యార్థులకు ప్లేట్లను ఆయన అందజేశారు. దాతలు సాయిరెడ్డి, భూపతిరెడ్డి, హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిలాఫలకంపై ప్రతాపమా?: వైసీపీ

వెదురుకుప్పం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): శిలాఫలకంపై ప్రతాపం చూపకుండా అభివృద్ధికి సహకరించాలని తిప్పినాయుడుపల్లె సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, బొమ్మయ్యపల్లె ఎంపీటీసీ కొత్తపల్లి భాస్కర్ గురువారం ఓ వీడియో విడుదల చేశారు. తాము వైసీపీ ప్రభుత్వ హయంలో అభివృద్ధి పనులు చేపట్టామని శిలాఫలకం వేస్తే అప్పటి సీఎం జగన్ ఫొటోను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారన్నారు. అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సహకరించాలే తప్ప.. ఇలాంటి చర్యలకు పాల్పడటం మంచిది కాదన్నారు.

వీరజవాన్ కుటుంబానికి ఆర్థికసాయం

బంగారుపాళ్యం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): వీరజవాన్ కార్తీక్ తల్లిదండ్రులకు మాదిరెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ తరపున రూ.5 వేలు అందజేశారు.

అదుపు తప్పి టిప్పర్ బోల్తా

వెదురుకుప్పం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గోవిందవారిపల్లె సమీపంలో గురువారం టిప్పర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఆ సమయంలో ఎదురుగా వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ఎవరూ గాయపడలేని స్థానికులు తెలిపారు.

అర్ధగిరి హుండీ ఆదాయం రూ.11.20 లక్షలు

తవణంపల్లె, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం అర్ధగిరి వీరాంజనేయస్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు జరిగింది. 79రోజులకుగాను రూ.11,20,813 లభించినట్లు ఈవో హనుమంతురావు తెలిపారు. కార్యక్రమంలో దేవదాయశాఖ అధికారి వెంకటసుబ్బారెడ్డి, గ్రామీణ బ్యాంక్ పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి కృషి

జాతీయ సదస్సులో ఎమ్మెల్యే జగన్మోహన్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్మోహన్, వేదికపై మేయర్ అముద తదితరులు

చిత్తూరు సెంట్రల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు. గురువారం స్థానిక పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉర్దూ బాష ప్రాముఖ్యతపై జాతీయ స్థాయి సదస్సు ప్రిన్సిపాల్ జీవనజ్యోతి అధ్యక్షతన ఉర్దూ విభాగం నిర్వహించింది. ఎమ్మెల్యేతోపాటు చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, మేయర్ అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్ తదితరులు పాల్గొన్నారు. జగన్మోహన్ మాట్లాడుతూ.. మైనారిటీలలో అక్షరాస్యత పెరగాలని సూచించారు. వక్తలు మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో ఉర్దూ మీడియం ఏర్పాటు చేయాలని, ప్రత్యేక ప్యాకేజి కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కళాశాల ఉర్దూ విభాగాధిపతి అన్వర్ హుస్సేన్ రచించిన పుస్తకం, రూటా వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ, పత్ర సమర్పణతోపాటు అఖిల భారత ఉర్దూ కవి సమ్మేళనం అలరించింది. వైస్ ప్రిన్సిపాల్ మీరా సాహెబ్, ఎస్వీయూ ఉర్దూ ప్రొఫెసర్ నిసార్ అహ్మద్, అమీనుల్లా, వసీవుల్లా, బఖ్తియారి, మహబూబ్‌బాషా, జిల్లా హజరత్ కమాలుల్లా, రూటా రాష్ట్ర నాయకులు పఠాన్ మహమ్మద్‌ఖాన్, హిమాయతుల్లా, ఖలంద్, నకీఉల్లా, తదితరులు పాల్గొన్నారు.

గోకులం షెడ్ నిర్మాణ పనుల పరిశీలన

గంగాధరనెల్లూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఎల్లమరాజుపల్లెలో గోకులం షెడ్ నిర్మాణ పనులను ట్రైనీ కలెక్టర్ హిమవంశీ గురువారం పరిశీలించారు. అలాగే ఉపాధికూలీలు చేస్తున్న కాల్వ పనులను కూడా తనిఖీ చేశారు. క్లస్టర్ ఏపీడీ సుబ్రహ్మణ్యం, ఏపీవో శ్రీనివాసులు, టెక్నికల్ అసిస్టెంట్ గోపి, ఫీల్డ్ అసిస్టెంట్ సుశీల పాల్గొన్నారు.

పాలసముద్రం: ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్న గోకులం షెడ్లను త్వరగా పూర్తి చేయాలని క్లస్టర్ ఏపీడీ సుబ్రహ్మణ్యం చెప్పారు. గురువారం పాలసముద్రంలోని షెడ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఏపీవో మార్గరేట్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరిస్తాం

విజయపురం, జనవరి 23: భూ సమస్యలు పరిష్కరిస్తామని తహసీల్దార్ కిరణ్ అన్నారు. గురువారం ఆలపాకంలో రైతుల ఫిర్యాదు మేరకు భూములు పరిశీలించారు. రీ సర్వేలో తలెత్తిన సమస్యలను తమ దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అశోక్, మండల సర్వేయర్ శేఖర్, వీర్వోలు పాల్గొన్నారు.



ఆలపాకంలో భూములు పరిశీలిస్తున్న తహసీల్దార్ కిరణ్

వెదురుకుప్పం: గ్యారంపల్లె రెవెన్యూలో గురువారం డిప్యూటీ తహసీల్దార్ కోమల ఆధ్వర్యంలో రీసర్వే చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

కొండ మల్లీశ్వరుడి ఆలయంలో చండీయాగం

● ఉభయదారులుగా ప్రవాసాంధ్రులు

వెదురుకుప్పం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): డీఆర్ఎన్‌కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో కొలువై ఉన్న జ్ఞాన ప్రసూనాంబ సమేత కొండ మల్లీశ్వరస్వామి ఆలయంలో గురువారం చండీయాగం శాస్త్రోక్తంగా జరిగింది. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సంకీర్తనలు ఆలపించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. మధ్యాహ్నం అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఉభయదారులుగా అమెరికాకు చెందిన ప్రవాసాంధ్రులు డాక్టర్ నరేంద్రనాథ్‌రెడ్డి, డాక్టర్ హైమావతి దంపతులు వ్యవహరించారు.



చండీయాగంలో పాల్గొన్న భక్తులు

అంబులెన్స్‌లోని సిలిండర్ లీకై మంటలు

● వాహన యజమానికి గాయాలు

చిత్తూరు అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): అంబులెన్స్‌లోని సిలిండర్ లీకై మంటలు చెలరేగడంతో వాహన యజమానికి గాయాలయ్యాయి. చిత్తూరు ప్రభుత్వాస్పత్రి ప్రహరీ చుట్టూ ఫ్రీజర్‌తో కూడిన అంబులెన్స్ వాహనాలు పార్కు చేసి ఉంచారు. వీటిల్లో ఓ వాహనానికి ఏర్పాటు చేసిన సిలిండర్ లీకై మంటలు చెలరేగాయి. గమనించిన వాహన యజమాని.. చుట్టుపక్కల వారి సహకారంతో మంటలు ఆర్పారు. ఈ ప్రమాదంలో వాహన యజమానికి స్వల్ప గాయాలయ్యాయి. సిలిండర్ పేలి ఉంటే పెను ప్రమాదం సంభవించేది స్థానికులు తెలిపారు.



వాహనం వద్ద గుమికూడిన జనం

కలెక్టర్ ఆదేశాలతో
కదిలిన యంత్రాంగం



రోడ్డు పక్కన శుభ్రం చేయిస్తున్న ఈవోపీఆర్డీ మహేశ్వర్‌రెడ్డి తదితరులు

పెనుమూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఎట్టకేలకు పారిశుధ్యంపై అధికారులు దృష్టి సారించారు. రోడ్ల పక్కన అపరిశుభ్రంగా ఉండటాన్ని కలెక్టర్ సుమిత్ కుమార్ ఇటీవల గమనించి అధికారులు మందలించారని సమాచారం. గురువారం ఈవోపీఆర్డీ మహేశ్వర్ రెడ్డి దగ్గరుండి గుత్తావాండ్లవూరు, మఠంపల్లె గ్రామాల్లో ఎక్స్‌కవేటర్‌తో రోడ్డు పక్కన దిబ్బలను తీయించి.. ముళ్లచెట్లను తొలగించారు. కాలువలను శుభ్రం చేయించారు. సెక్రటరీలు సురేంద్ర, జన్మశ్రీ పాల్గొన్నారు.

2న ఏఐటీయూసీ మహాసభ

శ్రీరంగరాజపురం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్‌పురంలో ఫిబ్రవరి రెండో తేదీన ఏఐటీయూసీ మహాసభ జరగనుందని జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పిలుపునిచ్చారు. గురువారం దీనికి సంబంధించిన కరపత్రాలను మండల కేంద్రంలో విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చి హామీ మేరకు ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీసం వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు గోవిందస్వామి, జిల్లా కార్యదర్శి జయకుమారి, సతీష్ చిన్నదాస్, ఇంద్రాణి, చిన్నబ్బ తదితరులు పాల్గొన్నారు.



వెదురుకుప్పం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయ భవనం వెనుక వైపు పిచ్చి మొక్కలు పెరిగి, తీగలు అల్లుకుని ఉన్నాయి. వీటివల్ల విషపురుగుల బెడద ఎక్కువైందని స్థానికులు చెబుతున్నారు. పారిశుధ్య నిర్వహణ చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులు ఆదేశిస్తుంటే ఎంపీడీవో కార్యాలయం వద్దే ఇలా ఉండటం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు.

అడవుల పరిరక్షణపై దృష్టి పెట్టాలి: ఎఫ్ఆర్వో



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎఫ్ఆర్వో థామస్

చిత్తూరు సెంట్రల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): అడవుల పరిరక్షణపై దృష్టి పెట్టాలని అటవీ తూర్పు విభాగం ఎఫ్ఆర్వో, పశ్చిమ విభాగం ఇన్‌చార్జి థామస్ సుకుమార్ తెలిపారు. డీఎఫ్‌వో భరణి ఆదేశాలతో గురువారం ఫారెస్టు అతిథి గృహ సమావేశ మందిరంలో తూర్పు, పశ్చిమ ఫారెస్టు బీట్, సెక్షన్ అధికారులతో పలు అంశాలపై సమీక్షించారు. వేసవి నేపథ్యంలో అడవుల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా నిఘా పెట్టాలని చెప్పారు. దీనిపై అటవీ సమీప గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అటవీ సంపదతోపాటు వన్య మృగాల పరిరక్షణ ఎంతో ముఖ్యమన్నారు. ఏనుగుల ద్వారా ప్రాణ, ఆస్తి, పంట నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏనుగులు అటవీ సమీప గ్రామాల్లోకి రాకుండా కందకాలు తవ్వాలని, బండరాళ్లు ఉన్న ప్రాంతాల్లో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. సోమల మంగళంపేట వద్ద రూ.45 లక్షలతో ఆరు కిలోమీటర్ల మేర సోలార్ ఫెన్సింగ్‌కు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

మినీ వ్యాను బోల్తా : ఒకరికి స్వల్ప గాయాలు



పూతలపట్టు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మినీ వ్యాను బోల్తాపడడంతో ఓ వ్యక్తి స్వల్పంగా గాయపడ్డాడు. కోడూరు నుంచి బెంగళూరుకు గురువారం అరటికాయల లోడ్‌తో వెళ్తున్న ఓ మినీవ్యాన్ బాటగంగమ్మ మిట్టూరు వద్దకొచ్చేసరికి ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి టైరు పంక్చర్ కావడంతో బోల్తాపడింది. మినీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న సీఐ కృష్ణమోహన్ సిబ్బందితో సంఘటనాస్థలానికి చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

బాధితులకు పరామర్శ

శ్రీరంగరాజపురం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మంగుంట పంచాయతీ డీబీఆర్‌బైలుకు చెందిన టీడీపీ సానుభూతిపరుడు పురుషోత్తం రెడ్డి తండ్రి పరదేశిరెడ్డి బుధవారం అనారోగ్యంతో మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్ గురువారం పురుషోత్తంరెడ్డి ఇంటికెళ్లి పరామర్శించారు. నాయకులు కోదండ యాదవ్, శ్రీధర్ యాదవ్, జయచంద్ర నాయుడు, భూపతిరెడ్డి, ఆనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్‌కు నివాళి



చిత్తూరు సెంట్రల్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గాంధీ విగ్రహ కూడలిలో సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం స్థానికులు నివాళి అర్పించారు. వీరిలో జయకుమార్, గుత్తా ప్రభాకర్, రామూర్తి, శ్రీనివాస్, రవికుమార్, శోభారాణి, శరత్‌చంద్ర,రమేష్, తదితరులున్నారు.

తమిళనాడుకు అక్రమంగా తరలుతున్న కలప



గుడిపాల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మరకాల కుప్పం, కుప్పిగానిపల్లె, కమ్మతిమ్మాపల్లె తదితర ప్రాంతాల్లోని అటవీ ప్రాంతాల్లో చెట్లను నరికి కలపను నరికి తమిళనాడుకు అక్రమంగా తరలించేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అటవీ అధికారులు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రభుత్వాస్పత్రికి పరికరాల వితరణ



ఐరాల(కాణిపాకం), జనవరి 23 (ఆంధ్రజ్యోతి): కాణిపాకం సమీపంలోని ప్రభుత్వ ఆస్పత్రికి గురువారం హైదరాబాద్‌కు చెందిన అవేర్ గ్రూప్ చైర్మన్ మాధవన్, ప్రాజెక్టు డైరెక్టర్ వరుణ్‌లు చిత్తూరు రీజనల్ ఎస్బీఐ కార్యాలయం ద్వారా పలు పరికరాలను వితరణ చేశారు. వీటిల్లో రెండు హైడ్రాలిక్ కాట్, బెడ్లు, వాటర్ ప్యూరిఫైర్, ఐదు చైర్లు, నాలుగు స్టాండింగ్ బీపీ అపార్టస్, రెండు మెటల్ ఎయిర్ కూలర్లు, రెండు సోలార్ లైట్లు, 20 ప్లాస్టిక్ కుర్చీలు ఉన్నాయి. వీటి విలువ రూ.రెండు లక్షలు ఉంటుందని రీజనల్ మేనేజర్ సురేష్ బాబు, చిత్తూరు చీఫ్ మేనేజర్ సురేంద్రకుమార్ తెలిపారు. డాక్టర్లు స్వాతి సింధూర, రాజేశ్వరి, ఆస్పత్రి అధికారులు శివయ్య, వేదవతి పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసుల వితరణ



వెదురుకుప్పం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): చవటగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంకు అవసరమైన ప్లేట్లు, గ్లాసులను చెన్నైకి చెందిన ప్రసన్నకుమార్ గురువారం వితరణ చేశారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ వి.వసంతకుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

చీటీ డబ్బుల విషయమై గొడవ : ఒకరికి గాయాలు

గంగాధరనెల్లూరు, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): చీటీ డబ్బుల విషయమై జరిగిన గొడవలో ఒకరికి గాయాలయ్యాయి. ఇన్‌చార్జి సీఐ శ్రీనివాసంతి గురువారం వివరాలను మీడియాకు తెలిపారు. వేపంజేరి పంచాయతీ గోవిందరెడ్డిపల్లె ఆదిఆంధ్రవాడలో సంతోష్‌కుమార్ కొంత కాలంగా చీటీలు నిర్వహిస్తున్నాడు. ఇతడి వద్ద అదే ప్రాంతానికి చెందిన మురళి కూడా చీటీ వేశాడు. అయితే సక్రమంగా చీటీ డబ్బులు కట్టకుండా వాయిదాలు పెడుతూ వచ్చేవాడు. బుధవారం మురళి ఇంటికెళ్లిన సంతోష్‌కుమార్ చీటీ డబ్బులు అడిగాడు. మాటామాటా పెరిగి గొడవకు దారితీసింది. ఈ నేపథ్యంలో మురళి కత్తి తీసుకొచ్చి సంతోష్‌కుమార్‌పై దాడి చేసి, గాయపరిచాడు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జి సీఐ తెలిపారు.

నూతన మంచినీటి ట్యాంకు ఏర్పాటుకు చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



మంచినీటి ట్యాంకు వద్ద ఏఈఈ ఉష

యాదమరి, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పెరియంబాడిలో మంచినీటి ట్యాంకును ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ ఉష, సచివాలయ సిబ్బంది గురువారం పరిశీలించారు. 'శిథిలావస్థలో పెరియంబాడి మంచినీటి ట్యాంక్' శీర్షికన ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు పరిశీలించి.. నూతన ట్యాంకు నిర్మించాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు.

టీడీపీ కార్యకర్తకు ఎలక్ట్రిక్ బైక్ బహుమతి



బైక్‌పై వాసురెడ్డి

గుడిపాల, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): బొమ్మసముద్రం పంచాయతీ కోటూరుకు చెందిన టీడీపీ కార్యకర్త వాసురెడ్డికి ఎమ్మెల్యే జగన్మోహన్ ఓ ఎలక్ట్రిక్ బైక్‌ను బహుమతిగా అందజేశారు. గురువారం వాసురెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పార్టీ కోసం చేసిన తన సేవలను గుర్తించి స్థానిక నాయకుల సహకారంతో బైకును ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. టీడీపీలో కష్టపడేవారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని చెప్పారు.

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

● పాడి రైతులకు అధికారుల సూచన

శ్రీరంగరాజపురం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పశు ఆరోగ్య వైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి శ్రీవిద్య సూచించారు. గురువారం పద్మాపురంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశువులకు గాలికుంటువ్యాధి టీకాలు వేసి, వైద్యపరీక్షలు చేసి వాటి యజమానులకు మందులు అందజేశారు. టీడీపీ నేత మాధవ నాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వెదురుకుప్పం: కొటార్వేడులో జరిగిన శిబిరంలో 130పశువులకు వైద్యచికిత్సలు అందించారు. కార్వేటినగరం మండల పశువైద్యాధికారి హేమకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

యాదమరి: మాదిరెడ్డిపల్లెలో జరిగిన పశువైద్య శిబిరంలో పశుసంచార అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆసిఫ్, యాదమరి వెటర్నరీ డాక్టర్ సంధ్య, సిబ్బంది పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: సంక్రాంతిపల్లెలో జరిగిన శిబిరంలో సర్పంచ్ రమేష్, పశువైద్యశస్త్రచికిత్స సహాయకులు రూప్సీ, టీడీపీ నాయకుడు హరి, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ లూథర్, ఏహెచ్‌ఏలు పాల్గొన్నారు.

విషపురుగు కాటుతో వృద్ధుడి మృతి

రామకుప్పం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): రామకుప్పం మండలం కెంచనబల్ల పంచాయతీ భూమండలపురంలో ఓ వృద్ధుడు విషపురుగు కాటుతో మృతి చెందాడు. బుధవారం రాత్రి గ్రామానికి చెందిన శీనప్ప ఇంటి ఆవరణలోని బాత్రూంకు వెళ్లి మళ్లీ నిద్రపోయాడు. ఉదయాన్నే చనిపోయి ఉండటతో విషపురుగు కాటుతో మృతి చెందాడని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రామకుప్పం పోలీసులు కేసు నమోదు చేశారు.

సంక్షిప్తంగా..

సెల్‌ఫోన్‌కు బానిసలు కావద్దు

పాలసముద్రం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సెల్‌ఫోన్‌కు బానిసలు కావద్దని చిత్తూరు విజయం ఇంజనీరింగ్ విద్యార్థులు కోరారు. గురువారం మండలంలోని తిరుమల రాజుపురం జడ్పీ హైస్కూల్‌లో ఒక్క రోజు ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించారు. పాఠశాలకు 25వేల విలువైన ఇన్వర్టర్‌ను విరాళంగా ఇచ్చారు. ఇన్‌చార్జి హెచ్ఎం సుధాకర్, టీచర్లు మురుగదాస్, వాసు, ఉషారాణి,వెంకటేష్, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

బాలికల రక్షణ అందరి బాధ్యత: కలెక్టర్

చిత్తూరు అర్బన్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): బాలికల రక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో బేటీ బచావో- బేటీ పడావో సిగ్నేచర్ క్యాంపెయిన్, బాలికల సంరక్షణ వాల్‌పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. డీఆర్వో మోహన్ కుమార్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం వితరణ

వెదురుకుప్పం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): వెదురుకుప్పం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం కాపుమొండివెంగనపల్లెకి చెందిన సాయిరెడ్డి, భూపతిరెడ్డి వితరణతో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన వసతి కల్పించినట్లు ఎంఈవో దామోదరం తెలిపారు. అంతకు ముందు విద్యార్థులకు ప్లేట్లను ఆయన అందజేశారు. దాతలు సాయిరెడ్డి, భూపతిరెడ్డి, హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిలాఫలకంపై ప్రతాపమా?: వైసీపీ

వెదురుకుప్పం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): శిలాఫలకంపై ప్రతాపం చూపకుండా అభివృద్ధికి సహకరించాలని తిప్పినాయుడుపల్లె సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, బొమ్మయ్యపల్లె ఎంపీటీసీ కొత్తపల్లి భాస్కర్ గురువారం ఓ వీడియో విడుదల చేశారు. తాము వైసీపీ ప్రభుత్వం హయంలో అభివృద్ధి పనులు చేపట్టామని శిలాఫలకం వేస్తే అప్పటి సీఎం జగన్ ఫోటోను బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారన్నారు. అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సహకరించాలే తప్ప.. ఇలాంటి చర్యలకు పాల్పడటం మంచిది కాదన్నారు.

వీరజవాన్ కుటుంబానికి ఆర్థికసాయం

బంగారుపాళ్యం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): వీరజవాన్ కార్తీక్ తల్లిదండ్రులకు మాదిరెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ తరఫున రూ.5వేలను గురువారం అందజేశారు.

అదుపు తప్పి టిప్పర్ బోల్తా



వెదురుకుప్పం, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గోవిందవారిపల్లె సమీపంలో గురువారం టిప్పర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఆ సమయంలో ఎదురుగా వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ఎవరూ గాయపడలేని స్థానికులు తెలిపారు.

అర్ధగిరి హుండీ ఆదాయం రూ.11.20 లక్షలు

తవణంపల్లె, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రం అర్ధగిరి వీరాంజనేయ స్వామి ఆలయంలో గురువారం హుండీ లెక్కింపు జరిగింది. 79రోజులకు గాను రూ.11,20,813 లభించినట్లు ఈవో హనుమంతురావు తెలిపారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారి వెంకటసుబ్బారెడ్డి, గ్రామీణ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను గురువారం వాడవాడలా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, పేదలకు అన్నదానం చేశారు.



పూతలపట్టులో కేక్ కట్ చేస్తున్న టీడీపీ రాష్ట్ర నేత యువరాజు తదితరులు



వెదురుకుప్పం మండలం తెట్టుగుంటపల్లెలో జరిగిన వేడుకల్లో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు గురుసాల కిషన్‌చంద్ తదితరులు



పాలసముద్రంలో జరిగిన వేడుకల్లో టీడీపీ కార్యనిర్వాహక రాష్ట్ర కార్యదర్శి భీమినేని చిట్టిబాబునాయుడు తదితరులు



బంగారుపాళ్యంలో పేదలకు అన్నదానం చేస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్సీ జయప్రకాష్ తదితరులు